# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 15 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 12


కూటమి ఇచ్చిన హామీల అమలుపై

## ఖచ్చితంగా పోస్టులు పెడతాం : మాజీ మంత్రి రోజా



వివరాలు 12లో

## ఉపాధ్యాయురాలు వేషధరణలో చిన్నారి



అల్వాల్, నవంబర్14 ( నినాదం న్యూస్) చిల్డ్రన్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులు వేషధారణలో ఈ చిన్నారి అందరిని ఆకట్టుకున్నది. చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ అధ్యాపకురాలు వేషధారణ ఉన్న చిన్నారి బాచుపల్లి ఈశాన్విరెడ్డి. చిల్డ్రన్స్ డే సందర్భంగా సాంస్కృత కార్యక్రమంలో పలు వేషధారంలో పాల్గొన్న చిన్నారులు.

# జస్ట్ మిస్

- మారని ఉనుక లారీల తీరు
- తృటిలో తప్పిన ప్రమాదం
- పెద్దపల్లిలో నో రవాణా రూల్స్

**పెద్దపల్లి రూరల్ నవంబర్ 14(నినాదం):** ఉనుక లారీతో మరో గూడ్స్ లారీకి తృటిలో ప్రమాదం తప్పింది.జిల్లా కేంద్రం నుండి గోదావరిఖని వైపు వెళ్లే రాజీవ్ రహదారి పై గురువారం రాత్రి ఓ ఉనుకలారీ పయనిస్తోంది.అదే సమయంలో వెనకాలనుండి మరో గూడ్స్ లారీ రావటంతో బండి పాస్ కావటం అతి క్లిష్టంగా మారింది.ఒకింత రెండు లారీలూ డీకొన్నంత పనైంది. మొత్తానికి భారీ ప్రమాదమైతే తప్పింది. పెద్దపల్లి జిల్లాలో ఉనుక లారీలు ప్రమాద ఘంటికలుగా మారాయని,నిబంధనలకు విరుద్ధంగా అవి చలామని అవుతున్నాయంటూ నినాదం దినపత్రిక ఇటీవల పలు కథనాలు ప్రచురించింది.అయినప్పటికీ సంబంధిత రవాణా,పోలీసు శాఖలు దీనిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు.



వెనకనుండి వచ్చి ఇరుక్కుపోయిన మరో లారీ



రహదారి మొత్తం కవర్ చేస్తూ వెల్తున్న ఉనుక లారీ

**నో నీడ్ ఫిట్ నెస్ ........**

ఏ ఫోర్ వీలర్ కయినా నిర్ణీత సమయంలో రవాణా శాఖ నుండి ఫిట్ నెస్ ధృవీకరణ పొందటం తప్పనిసరి. బాడీకి ఇరువైపుల ఎత్తయిన అదనపు సెటప్ తో వచ్చినా అధికారులు ఫిట్ నెస్ చేస్తున్నారు.దీంతో సదరు లారీలకు నియంత్రణ లేకుండా పోయింది. రాత్రీ పగలూ తేడా లేకుండా రహదారి మొత్తం కవర్ చేస్తూ వందల సంఖ్యలో ఉనుక లారీలు తిరుగుతున్నాయి.అయినా సంబంధిత అధికారులెవరూ పట్టించుకోపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది.ఇప్పటికైనా ఈ లారీలకు నిబంధనలు వర్తింపజేసేలా జిల్లా కలెక్టర్ చొరవచూపాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## గ్రేస్ వ్యాల్యూస్ ఐడియల్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం...




**కోదాడ,నవంబర్ 14(నినాదం న్యూస్):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. గురువారం కోదాడ పట్టణంలోని గ్రేస్ వ్యాలీస్ ఐడియల్ స్కూల్ లో భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు పాఠశాల ప్రిన్సిపల్ సైమునా మైమునా బషీద్ పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

- గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి
- విద్యాశాఖకు బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు ... రాష్ట్రం ఏర్పడాక తొలిసారి బాలల దినోత్సవం
- హాస్టళ్లలో ఫుడ్‌పాయిజనింగ్ జరిగితే చర్యలు
- ఎస్సీ స్టేడియంలో బాలల దినోత్సవంలో సిఎం రేవంత్



వివరాలు 11 లో

హైకోర్టును తప్పుదోవ పట్టిస్తున్న

# సిఎం రేవంత్

### ఫార్మా భూమి అని చెప్పి ..ఫోర్త్ సిటీ కోసం యత్నం

### లగచర్ల ఘటనతో రైతుల ఆగ్రహం బయటపడింది మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్:తెలంగాణ హైకోర్టును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూముల ధరలు తగ్గాయని చెప్పారు. కాంగ్రెస్ మిగతా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. లగచర్లలో ఉంది ఫార్మా భూమి అని హైకోర్టు కోర్ట్‌కు సీఎం రేవంత్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బయటకు వచ్చి ఫోర్త్ సిటీ అంటున్నారని కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణ భవన్‌లో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ భవన్‌కు లగచర్ల భూసేకరణ గిరిజన కుటుంబాలు చేరుకున్నాయి. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉంటానని కేటీఆర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి సీట్ కోసం మంత్రులు ఎదురుచూస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు.నల్గొండ ,ఖమ్మం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , మల్లు భట్టి విక్రమార్క సీఎం చైర్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ముందుగా తన సీట్ పోకుండా రేవంత్ రెడ్డి చూసుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో భూముల ధరలు పెరిగాయని అన్నారు. ఏమైనా అభివృద్ధి చేస్తారేమోనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. 'లగుచర్ల ఇష్యూతో సర్కారు బంగపడింది. లగచర్లలో అరెస్టు అయిన వారిని పోలీసులు తీవ్రంగా కొట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు . పోలీసులు ఘోరంగా ప్రవర్తిస్తున్నారు. మా నాయకుడు సురేష్ తప్పేం చేశారు. నరేందర్ రెడ్డినీ ఎందుకు అరెస్టు చేశారు. నాలుగేళ్లలో మేమే అధికారంలోకి వస్తాం. ఆంధ్రలో ఏం జరిగిందో తెలంగాణలో అదే జరుగుతది. బీఆర్ఎస్ నేతలపై బోగస్ కేసులు పెడుతున్నారు. అధికారులకు



అంత స్వామి భక్తి పనికి రాదు. రేవంత్ పిచ్చోడు.. అసలు వదలం. బాధితులను ఢిల్లీకి తీసుకెళ్తాం. నేషనల్ హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**సంగారెడ్డి, (నినాదం):** ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహం భవనం పై నుంకి దూకి ఓవిద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా నారాయఖేడ్‌లోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మాధవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన హాస్టల్ సిబ్బంది గాయపడిన మాధవిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా దవాఖానకు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. ఆత్మహత్యాయత్నానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రెండు లారీలు ఢీ........ క్యాబిన్‌లో ఇరుక్కపోయిన డ్రైవర్లు అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు

**భూపాలపల్లి, నవంబర్ 14 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కురవి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని శివారు తాట్యా తండా సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు డ్రైవర్ల క్యాబిన్‌లో ఇరుక్కుపోయి మూడు గంటలపాటు నరకయాతన అనుభవించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. వారిని అతికష్టం మీద బయటకు తీశారు. చికిత్స నిమిత్తం ఇద్దరిని దవాఖానకు తరలించారు. భూపాలపల్లి జిల్లా గోపాల్‌పూర్‌కు చెందిన ఇంచర్ల రాజు.. బొగ్గు లోడుతో పాల్వంచకు వెళుతున్నాడు. అదే సమయంలో భూపాలపల్లి జిల్లా చిట్యాలకు చెందిన ఎండీ హైదర్ పాల్వంచలో బొగ్గు లోడును దింపి బూడిదతో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వీరిద్దరూ కురవి మండలం తాట్యాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీల ముందు భాగమైన క్యాబిన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇద్దరు డ్రైవర్లు అందులో ఇరుక్కుపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. తీవ్ర గాయాలతో బాధపడుతున్న వారిని బయటకు తీసేందుకు మూడు గంటలపాటు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వారిని లారీల్లోనుంచి బయటకు తీసుకురావడానికి యత్నించినప్పటీ వీలుకాకపోవడంతో జేసీబీల సహాయం తీసుకున్నారు. అయినా కష్టంగా మారడంతో వారిని అందులోనే ఉంచి ప్రథమచికిత్స అందించారు. 108 అంబులెన్స్ సిబ్బందితో సెలైన్ ఎక్కించారు. అనంతరం గ్యాస్ కట్టర్లను తెప్పించి క్యాబిన్లను కట్ చేసి వారిని బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను మహబూబాబాద్? ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఎంజీఎం హాస్పిటల్‌కు, అటునుంచి ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన లింగంపేట ఎస్‌ఐ

**కామారెడ్డి, నవంబర్ 14 (నినాదం):** కామారెడ్డి జిల్లా లింగంపేట ఎస్‌ఐ అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక కేసు విషయంలో ఎస్‌ఐ డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. వారి సూచనలు మేరకు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నాలుగు రోజుల క్రితమే నిజామాబాద్ జిల్లా వర్ని ఎస్‌ఐ ఏసీబీకి చిక్కగా..వారం తిరగకముందే మరో ఎస్‌ఐ ఏసీబీకి పట్టుబడటం జిల్లాలో చర్చనీయాంశమైంది. మరోవైపు జిల్లాలో ఏసీబీ వరుస దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిజామాబాద్‌లో ఫ్లెక్సీ వివాదం ఆర్మూర్‌లో ఉద్రిక్తత

**నిజామాబాద్, నవంబర్ 14 (నినాదం):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మధ్య వివాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మంత్రి జూపల్లి కృష్ణారావు  పర్యటిస్తున్నారు. అయితే ఆర్మూర్‌లో మంత్రి జూపల్లి పర్యటన సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదానికి కారణమైంది. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అందులో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ఫొటోలు లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఇరువర్గాలను శాంతింపజేశారు.

## కాంగ్రెస్ పాలనపై మావోయిస్టుల లేఖ

### హామీలను మర్చి పాలనసాగిస్తుందని మండిపాటు

హైదరాబాద్,నవంబర్ 14 (నినాదం): కాంగ్రెస్ సంవత్సర పాలనపై మావోయిస్టుల లేఖ రాయడం సంచలంగా మారింది. రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలనపై మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ బహిరంగ లేఖను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కార్పొరేట్ల కోసం పనిచేస్తుందని మండిపడ్డారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించి వేస్తూ హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పేరుతో విధ్వంసానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు రైతుల భూములను కొల్లగొట్టేందుకు పథకం పన్నారని విమర్శించారు. కుట్ర పూరితంగా కార్పొరేట్లకు మేలు చేసేలా రేవంత్ పాలన ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరే విధానలపై ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

..

## మొరం కోసం వెళ్లి.. తిరిగిరాని లోకాలకు... గుంతలోపడి మహిళ మృతి

ఆదిలాబాద్, నవంబర్ 14 (నినాదం): మొరం కోసం తీసిన గుంత ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మరో ముగ్గురి ప్రాణాల మీదకు తెచ్చింది. ఈ విషాదకర సంఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..బంగారిగూడకు చెందిన పలువురు మహిళలు గురువారం ఆటోలో పత్తి ఏరడానికి బయలుదేరారు. కాగా, ప్రమాదవశాత్తు డంపింగ్ యార్డ్ వద్ద మొరం కోసం తవ్విన గుంతలో ఆటో పడిపోవడంతో సవిత అనే మహిళ మృతి  చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సవిత మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లగచర్ల ఘటనలో సంచలన విషయాలు

### దాడి కారుకుడు సురేశ్‌కు భూమే లేదు..ప్రభుత్వానికి కలెక్టర్ నివేదించినట్లు సమాచారం

#### తాము దాడిలో పాల్గొనలేదంటున్న గ్రామస్థులు.. హైదరాబాద్ మీడియా ముందు గగ్గోలు

**హైదరారాబాద్** లగచర్ల ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత సురేష్‌కు అసలు భూమి లేదని వికారాబాద్ కలెక్టర్ తేల్చారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ఇచ్చిన నివేదికలో కీలక అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేష్, అతని సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదిక పేర్కొన్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న 42 మంది నిందితుల్లో 19 మందికి భూమి లేదని కలెక్టర్ గుర్తించి, తెలియచేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడి ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 16మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇదిలావుంటే తెలంగాణలో వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటన సంచలనం సృష్టిస్తోంది. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర రెవెన్యూ సిబ్బందితో గ్రామస్తులు తిరగబడి దాడి చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వెనక రాజకీయ కుట్ర ఉందని అనుమానిస్తోన్న ప్రభుత్వం లగచర్ల ఘటనను సీరియస్గా తీసుకుని సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. లగచర్ల ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరు కూడా ఈ ఘటనలో తెరపైకి వచ్చింది. ఈ పరిమాణాల నేపథ్యంలో లగచర్ల గ్రామంలో రాష్ట్రంలో ఒక్కసారిగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామస్తులు మీడియా ముందుకు వచ్చారు.  లగచర్ల గ్రామ ప్రజలు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. 'మా గ్రామానికి ఫార్మా కంపెనీ వస్తుందని ప్రచారం చేశారు. ఫార్మా కంపెనీ పెడితే మా భూములు కోల్పోతాం. మా భూములు లాక్కోవాలని చూస్తున్నారు. మాకు ఫార్మా కంపెనీ వద్దు. ఫార్మా కంపెనీ వలన మాకు రోగాలు వస్తాయని అన్నారు. అసలు కలెక్టర్ మా ఊరికి వస్తున్నాడని మాకు తెలియదు. మేము ఎవరిపై దాడులు చెయ్యలేదు. మాపై, మా కుటుంబాలపై దాడులు చేశారు. పోలీసులు మా కుటుంబ సభ్యులను అరెస్ట్ చేశారు. వాళ్లను వెంటనే విడుదల చెయ్యాలి. మాకు ఏం జరిగిన ఫార్మా కంపెనీ ఏర్పాటుకు భూములు ఇచ్చేది లేదని అన్నారు. లగచర్ల ఘటన రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోన్న వేళ ఏకంగా.. ఆ గ్రామ ప్రజలకు మీడియా ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణ

### అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని వెల్లడి

### ట్యాపింగ్‌తో తనకు సంబంధం లేదని వెల్లడి

**హైదరారాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచారణ ముగిసింది. తిరుపతన్నతో మాట్లాడిన ఫోన్ కాల్స్‌పై హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు మాజీ ఎమ్మెల్యేను విచారించారు. ప్రస్తుత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులైన మదన్ రెడ్డి, రాజ్ కుమార్ ఫోన్ల ట్యాప్ చేయడంపై పలు పశ్నలు సంధించారు. ఈ ఇద్దరి ఫోన్‌లు ట్యాప్ చేసినట్టు వచ్చిన రిపోర్టును లింగయ్య ఎదుటపెట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా డబ్బు తరలింపుపైనా ప్రశ్నలు సంధించారు. విచారణ అనంతరం చిరుమర్తి లింగయ్య మీడియాతో మాట్లాడారు. పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పానని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.  తనకు తెలిసిన అధికారి కాబట్టి నేను గతంలో అడిషనల్ ఎస్పీ తిరుపతన్నతో మాట్లాడాను. మదన్ రెడ్డి, రాజ్ కుమార్ ఫోన్ నంబర్లు తిరుపతన్న అడిగారు. వారిద్దరి ఫోన్ నంబర్స్ నా అనుచరుల వద్ద



తీసుకుని అతనికి ఇచ్చాను. నంబర్లు ఎందుకు అడిగావని నేను తిరుపతన్నను ప్రశ్నించా. కానీ మునుగోడు ఎన్నికల సమయంలో ప్రచారం ఎలా జరుగుతుందని తిరుపతన్న నన్ను అడిగారు. ప్రచారం బాగానే జరుగుతోందని నేను ఫోన్లో చెప్పా.

ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుల ఫోన్ ట్యాప్ చేశారనేది అవాస్తవం. మీడియాలో ఎక్స్‌పోజ్ అవ్వాలనే ఉద్దేశంతో కొంతమంది నాపై తప్పుడు కామెంట్స్ చేస్తున్నారు. ఈ కేసులో ఎప్పుడు విచారణకు పిలిచినా పోలీసులకు నేను సహకరిస్తా. ఈ కేసుతో నాకు ఎటువంటి సంబంధం లేదు. తిరుపతన్నతో మాట్లాడిన కాల్ లిస్ట్ ఆధారంగానే నన్ను ప్రశ్నించారు. పోలీసుల దగ్గర ఏదో ఆధారం ఉంది కాబట్టే నన్ను విచారించారని భావిస్తున్నా. నా స్టేట్మెంట్‌ను వీడియో రికార్డ్ చేశారు. ఎప్పుడు విచారణకు పిలిచినా సహకరిస్తాఅని చెప్పారు.

కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలైన బొల్లం మల్లయ్య, పైళ్ల శేఖర్ రెడ్డికి సైతం పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. చిరుమర్తి లింగయ్య విచారణ తర్వాత మల్లయ్య, శేఖర్ రెడ్డిలను విచారించే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటిసారిగా రాజకీయ నేతలను పోలీసులు విచారిస్తున్నారు. ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ ఎమ్మెల్యే లింగయ్య విచారణ తర్వాత మరో మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది.

## ఢిల్లీని కమ్మేసిన పొగ రోడ్లపై వాహనాలు కనపించని స్థితి

### ఉదయం 9 గంటలకూ కనిపించను సూర్యుడు



న్యూఢిల్లీ, నవంబర్ 14 (నినాదం): దేశ రాజధానిలో పరిస్థితులు మరింత దారుణంగా మారాయి. వాయి కాలుష్యం వల్ల ఉదయం 9 గంటలకూ కూడా సూర్యుడు కనిపించని పరిస్థితి ఉందంటే అక్కడ పరిస్థితులు ఏలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.   సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం.. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 473గా నమోదైంది.  గురువారం ఉదయం రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ మంచు కమ్మేసింది. ఫలితంగా విజిబిలిటీ సున్నాకి పడిపోయింది. రోడ్లపై వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ఉదయం 9 గంటల సమయంలోనూ సూర్యుడు కనిపించని పరిస్థితి. విజిబిలిటీ జీరోకు పడిపోవడంతో విమాన, రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషన్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు సాగించే సుమారు 300కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ తెలిపింది. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు పేర్కొంది. మొత్తం ఢిల్లీకి రావాల్సిన 115 విమానాలు, రాజధాని నుంచి బయలుదేరాల్సిన 226 విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ తెలిపింది. సగటున 17 నుంచి 54 నిమిషాలు ఆలస్యంగా విమానాలు నడుస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు ఈ పొగమంచు రైళ్ల రాకపోలకపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు, నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం, మహాదేవ్‌పూర్ మండలాలతో పాటు ములుగు జిల్లా కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి జ్ఞాపికలను



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒక రోజు ప్రధానోపాధ్యాయురాలుగా టి. రిషిత, జిల్లా విద్యాధికారి గా సౌజన్య,టీచర్లు గా హారిక, అన్విత, స్టైనిల, అక్షిత, అనురాధ, అజయ్, కీర్తన్,పాల్,గణేష్,పి.ఈ.టి గా నిషాంత్, అనిలాశ్,ఆఫీసు సబార్డినేట్ వరుణ్ సందేశ్ లు వ్యవహరించారు. ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్, సకారం నాయక్, కామిడి సతీశ్ రెడ్డి,చంద్రకల,యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్,సి.ఆర్.పి బాపు,ఆర్ట్ టీచర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.న్యాయ నిర్ణేతలుగా కామిడి సతీశ్ రెడ్డి,సదయ్య,యాదగిరి లు వ్యవహరించారు. అలాగే మహదేవ్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ బాలురు పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకల్లో భాగంగా స్వయంపరిపాలనా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజిరెడ్డితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక వేడుకలకు స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు గొప్ప మేధావులను ఆదర్శంగా చేసుకొని తమ అనుగుణంగా మార్పు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ తో పాటు ఉపాధ్యాయులు దేవిసింగ్, రామ్ సింగ్, రజని, మంజుల జయ మధుకర్ రావు రఘుపతి రెడ్డి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

### కిట్స్ వరంగల్-సెంట్రల్ లైబ్రరీలో

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**వరంగల్ ప్రతినిధి నవంబర్ 14 (నినాదం న్యూస్):** సెంట్రల్ లైబ్రరీ, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ (కిట్స్ డబ్ల్యు), 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జ్యోతిని ప్రజ్వలన చేసి ప్రారంభించారని, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. కిట్స్ కళాశాల 2024 నవంబర్ 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జరుపుకుంటుందని, గురువారం సెంట్రల్ లైబ్రరీ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె వేణుమాధవ్ లు సంయుక్తంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా లైబ్రరీ సమాచార బ్రోచర్‌ను విడుదల చేశారు.డిజిటల్ లైబ్రరీలో 1200 సరికొత్త శీర్షికలు, 9000 డిజిటల్ జర్నల్స్‌తో పుస్తక



ప్రదర్శనను అధ్యాపకులు, విద్యార్థుల నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ్యు లు యం పి కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు, కిట్స్ వరంగల్ కోశాధికారి పి నారాయణరెడ్డి, సెంట్రల్ లైబ్రరీ సిబ్బందికి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల శు భాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానం, వ్యక్తిగత ఎదుగుదల, సాధికారత, విద్యార్థుల చైతన్యాన్ని పెంపొందించే అమూల్యమైన సంస్థలు. లైబ్రరీ వనరుల సంపదకు ప్రాప్తిని అందిస్తుంది, పఠన ప్రేమను పెంపొందిస్తుందని, జీవితకాల అభ్యాస అవకాశాలను అందిస్తుంది.డిజిటల్ లైబ్రరీ, ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ , 16115 శీర్షికలు, బ్యాక్‌వాల్యూమ్‌లు ఉన్నాయని, 6022 ఇ-పుస్తకాలు, ఏ ఐ సి టి ఈ తప్పనిసరి జర్నల్స్ సబ్‌స్క్రిప్షన్‌ల ద్వారా 50866 ఆన్‌లైన్ జర్నల్స్ తో 84575 పుస్తకాలు అత్యాధునిక లైబ్రరీ సౌకర్యాలను మా యాజమాన్యం కల్పిస్తోందని తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన వ్యక్తిత్వం బుక్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో డీన్, అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె వేణు మాధవ్, లైబ్రేరియన్ కె ఇంద్ర సేనా రెడ్డి, లైబ్రరీ అడ్వైజరీ కమిటీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఎం శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, వివిధ శాఖల ఆచార్యులు ప్రొఫెసర్ బి రమాదేవి, సి వెంకటేష్, అసోసియేట్ ప్రొఫెసర్, ఫిజికల్ సైన్సెస్, పి ఆర్ ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి, యమ్. నిరంజన్ అసిస్టెంట్ లైబ్రేరియన్, లైబ్రరీ సిబ్బంది, ప్రిన్సిపల్, ఆఫీస్ సూపరింటెండెంట్లు ఎస్ సతీష్, జి రవీందర్ వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ

**మహాముత్తారం, నవంబర్ 14 (నినాదం న్యూస్):** బాలల దినోత్సవం పురస్కరించుకొని తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు టీ షర్టులను పంపిణీ చేయడం అభినందనీయమని మహాముత్తారం తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హైస్కూల్



విద్యార్థులకు ఇదే పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు కదారి జయ మధుకర్ తన తండ్రి స్వర్గీయ కదారి జ్ఞాన ప్రకాశరావు 10వ వర్ధంతిని పురస్కరించుకొని టీ షర్టులను అందజేశారు. కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులతో పాటు విద్యా ర్థులు పాల్గొన్నారు.

## చదువే ఆయుధం..
## చదువుకుంటే ఉన్నత శిఖరాలకు..
### -ఆదర్శ కరస్పాండెంట్ జనగామ కార్తీక్




**కాటారం నవంబర్ 14 నినాదం న్యూస్ :** కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రు చిత్ర పాటానికి స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతం మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లను కలిగి వుండాలని, సమయ పాలన పాటించాలని చదువే ఆయుధం అని తెలిపారు.పాఠశాలలో విద్యార్థులే టీచర్ల మాదిరి స్వయంపాలన చేసి చిన్నారులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



**కాటారం నవంబర్ 14 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని శంకరంపల్లిలో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఎడ్ల సతీష్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వివరాలను రైతుల వివిధ సమస్యలను జిల్లా ఎస్పి అడిగి తెలుసుకున్నారు కొనుగోలు కేంద్రంలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు దళారులను నమ్మవద్దని, ఏదేని సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు షురూ

**కాటారం నవంబర్ 14 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు



కేంద్రాలు ప్రారంభం అయినట్టు సీఈవో ఎడ్ల సతీష్ తెలిపారు శంకరాంపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రేగుల గూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ చైర్మన్ శ్రీ దబ్బేట స్వామి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సీఈఓ ఎడ్ల సతీష్ ఏ ఈ ఓ సరిత వేమునూరి ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్లు జక్కుల అజయ్ ఐలి రాజబాబు, దండ్రు రాజయ్య, రైతులు అశోక్,సంతోష్, వంశీవర్ధన్,ఓదెలు, శ్రీనివాస్,శంకరయ్య, నరసింహారెడ్డి, మధుసూదన్, శ్రీకాంత్ మరియు హమాలీలు బుచ్చయ్య, గట్టయ్య, ఓదెలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సిటీ విద్యా సంస్థలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 14 ( నినాదం న్యూస్) :** సూర్యాపేట పట్టణంలోని సిటీ విద్యాసంస్థలలో గురువారం బాలుర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ విద్యా సంస్థల చైర్మన్ ఆర్ . ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులు చేతిలోనే ఉందని తెలిపారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులు పిల్లల సహజ ప్రతిభను, అభిరుచిని గుర్తిస్తే దేశం గర్వించేలా ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి ఆరోగ్యకరమైన సంతోషకరమైన విద్యను అందించడమే సిటీ విద్యా సంస్థల లక్ష్యమని అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మురళి, ఉపాధ్యాయులు శర్మ, స్వామి ఇతరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలిగించొద్దు



**నూతనకల్ నవంబర్ 14 (నినాదం న్యూస్):** రైతులకు ఇబ్బంది కలిగించొద్దని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు మండల పరిధిలోని సోమ్లతండా, టిక్య తండా,ఎడవెల్లి గ్రామా లలో ఐకెపి సెంటర్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా సన్న దొడ్డు రకాల ధాన్యం ఎంత వస్తుందని నిర్వాహకులను అడిగారు ధాన్యం కుప్పలు మాచర్ వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక పరిశీలన

**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 14 (నినాదం న్యూస్) :**



చివ్వెంల మండలంలోని బీబీగూడెం, ఐలాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా కొనుగోలు జరపాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయాలలో నాణ్యత పాటించాలని సూచించారు .కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో రైతు ఖాతాలో నగదు జమ అవుతుందని తెలిపారు. ప్రతి గింజను కొనుగోలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ కృష్ణయ్య ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డి.ఎం



**చింతపల్లి, నవంబరు 14(నినాదం న్యూస్):** దేవరకొండ బస్సు డిపో ఆధ్వర్యంలో నేడు డయల్ యువర్ డి ఎం.కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం3.00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.దేవరకొండ డిపో పరిధిలో, ఆర్టీసీ అభివృద్ధికిసంబంధించి ఏవైనా సూచనలు ,సలహాలు ఇవ్వడంతో పాటు, ఏవైనా సమస్యలను కూడా తెలియజేయడానికి మొబైల్ ఫోన్ నంబర్ కు( 9959226 311 ) డయల్ చేయాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని డిపో పరిధి లోని ప్రజలు,ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ పగడాల సైదులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

**నూతనకల్ నవంబర్ 14 (నినాదం న్యూస్):** అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని మండల కేంద్రానికి చెందిన నాగార్జున విద్యాసంస్థల అధినేత, కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నూతనకల్ మండలంలోని అన్ని రకాల మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.మండల కాలం దీక్ష చేస్తున్న స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం స్వాములకు బీక్ష (అన్న ప్రసాదం) వడ్డించారు.

# పిల్లలు, వృద్ధుల్లో రోగ నిరోధక శక్తి తగ్గితే నిమోనియా

**నూతనకల్ నవంబర్ 14(నినాదం న్యూస్):**



పిల్లలు వృద్ధులు రోగ నిరోధిక తగ్గితే నిమోనియా వచ్చే అవకాశం ఉందని నూతనకల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నాడు హెల్త్ స్టాఫ్ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ ఆశ్రిత రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమోనియా అనేది వ్యాధి వైరస్ ఫంకస్ ఇన్ఫెక్షన్ల కారణంగా వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఊపిరితిత్తుల గాలి సంచులో ద్రవం, చేరడంతో శ్వాస తీసుకోవడం కష్టం అవ్వడానికి ఈ వ్యాధి చికిత్స అందుబాటులో ఉంది.ఎటువంటి భయానికి గురి కాకుండా వైద్యులకు సంప్రదించాలన్నారు. కొందరిలో వికారం,వాంతులు కూడా కలుగుతాయని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో సూపర్వైజర్ చిన్ని, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, మెయిల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమించాలి



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 14 (నినాదం న్యూస్) :** ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమిస్తే ఏదైనా సాధించవచ్చని టి టి టి డబ్ల్యూ ఎస్ నీలగిరి 171 బ్యాచ్ మోటివేషనల్ స్పీకర్ పగిడోజు వెంకటరమణ అన్నారు. గురువారం నూతనకల్ మండలం తాళ్ల సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ , మెమొరీ స్కిల్స్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాంకు సహకరించిన పాఠశాల హెడ్మాస్టర్ సోమయ్యకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో శోభన్, శ్రీను, అశోక్, భిక్షం ,హనుమాన్, శ్యాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం




**డోర్నకల్ /మరిపెడ నవంబర్ 14(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా మరిపెడ మునిసిపాలిటీ కేంద్రంలోని ఇంగ్లీష్ మీడియం మాంటిస్సోరి హై స్కూల్ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.స్కూల్ కరస్పాండెంట్ గాస్పెర్ లిమి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని నవ సమాజ నిర్మాణం కోసం నాంది పలకడానికి విద్యార్థి దశ నుండే మంచి గుణాన్ని అలవర్చుకోవాలన్నారు.చిన్నారులు ఆటపాటలతో సంస్కృతిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొని డాన్సులతో ఎంతో ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థినిలు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటనపై అధికారుల నిరసన



**మహాముత్తారం, నవంబర్ 14 (నినాదం న్యూస్):** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, అధికారులపై దాడిని నిరసిస్తూ మండల పరిషత్ అధికారులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం జేఏసీ పిలుపులో బాగంగా మహాముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ...



**మహాముత్తారం, నవంబర్ 14 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు.మహముత్తారం మండలం మాదారం గ్రామంలో దాసరి పోచయ్య, కనుకునూరు గ్రామంలో సాట్ల సమ్మయ్యలు ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. అంతకుముందు మండలంలోని మినాజీపేటలో తాటికొండ రమ- సుధాకర్ చారి పుత్రుడు దేవేందర్ చారి - నందిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మిల్లులకే సన్న ధాన్యం

**కోదాడ,నవంబర్ 14 (నినాదం న్యూస్):** రైతులు పండించిన వరి పంటకు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం దానికి అనుగుణంగానే సన్న ధాన్యానికి ఈ సీజన్లో రూ.500 బోనస్ ప్రకటించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసు కొస్తే గ్రేడ్-1 ధాన్యానికి క్వింటాల్ కు రూ.2320 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కల్పిస్తామని ప్రకటించారు. 17 శాతం తేమ కచ్చితంగా ఉండాలని, పొట్టు, తాలు, మట్టి పెల్లలు లేకుండా ఉండాలని నిబంధన పెట్టారు. అయితే 17శాతం తేమ ఉండాలంటే రైతులు ధాన్యాన్ని ఆరబెట్టాల్సి వస్తుంది. ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితుల్లో రైతులు బోనస్ విషయం పట్టించుకోకుండా ధాన్యాన్ని నేరుగా మిల్లుల్లోనే విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువ ధర వస్తున్నప్పటికీ మిల్లుల్లో నే ధాన్యం అమ్ముకుంటున్నారు.



మిల్లులకే సన్న ధాన్యం..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వానాకాలం సీజన్లో రైతు లు సన్న రకం ధాన్యం ఎక్కువగా సాగు చేశారు. దొడ్డురకం ధాన్యం కేవలం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తు న్నారు. సన్న రకం పచ్చి ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయడంతో రైతులందరు మిల్లులకే ధాన్యాన్ని తరలిస్తున్నారు. మిల్లర్లు 25 నుంచి 30శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కూడా కొనేందుకు ఆసక్తి చూపిస్తు న్నారు. పైగా తాలు, పొట్టు, మట్టి పెల్లల గురించి మిల్లర్లు పట్టించుకోకపోవడంతో పంట కోసిన వెంటనే రైతులు ధాన్యాన్ని నేరుగా మిల్లులకు తరలించి అమ్ముకుంటున్నారు. దీంతో మిల్లుల వద్ద కిలోమీట ర్లు మేర ధాన్యం ట్రాక్టర్లు కనిపిస్తున్నాయి. ఇప్పటికే 30శాతం ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేసినట్లు సమా చారం. మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తా మని ప్రకటించినప్పటికీ 17శాతం తేమ ఉండాలనే నిబంధనతో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది.15.72 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వానాకాలం సీజన్కు సంబంధించి సుమారు 15,72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా చేశారు. నల్లగొండ జిల్లాలో 2,42,490 ఎక రాల్లో సన్నాలు సాగు చేయగా 5,81,975 మెట్రిక్ టన్నులు, సూర్యాపేట జిల్లాలో 3,41,650 ఎక రాల్లో సాగు చేయగా 8,15,960 మెట్రిక్ టన్నులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 97,028 ఎకరాలో పంట సాగు చేయరా 1,74,650 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేసినట్లు సమాచారం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రం ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయడం లేదు. ఇలా అయితే జనవరి నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఎలా పంపిణీ చేస్తారు అని అనుమానాలు కలుగుతున్నాయి. మిల్లులు నుంచి సన్న బియ్యం కొనుగోలు చేసి పేదలకు ఇస్తే ప్రభుత్వం పై మరింత భారం పడనుంది.

ధాన్యం రాక కోసం ఎదురుచూస్తున్నాం ఆయకట్టులో ఎక్కువగా సన్నరకం ధాన్యం సాగు చేయడం వల్ల ఇప్పుడిప్పుడే కోతలు జరుగుతున్నాయి. వచ్చిన ధాన్యానికి నిబంధనల ప్రకారం మద్దతు ధర తో పాటు బోనస్ అందించనున్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలి.దిగుబడి ఎక్కువగా వస్తుందని మహేంద్ర చింట్లు, 101 వరి వంగడాలను సాగు చేసిన రైతులకు మిల్లర్లు చుక్కలు చూపిస్తున్నారు. ఆ రకం ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లు ముందుకు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 70వేల ఎకరాలకు పైగా ఈ రకం వరి సాగు చేశారు. కానీ ఈ రకం ధాన్యంలో గింజ లావుగా ఉంటుందని, ఇది సన్న బియ్యం వెరైటీకి సరిపోదని కారణంతో మిల్లర్లు కొనుగోలు చేయడం లేదు. అధికారులు అనేకమార్లు మిల్లర్లతో సమావేశం జరిపి ఆ రకం ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నా పట్టించు కోవడం లేదు.

# సురమాంబ కంఠమహేశ్వర మహోత్సవాలు

**చౌటుప్పల్, నవంబరు 14 (నినాదం న్యూస్):** శ్రీ శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ బోనాల మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నుండి శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం వరకు గౌడ కులస్తులు జల బిందెలు తీసుకొచ్చారు. అనంతరం హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి కంఠ మహేశ్వర స్వామికి పంచామృతాలతో జలాభిషేకం నిర్వహించి వస్త్రాలంకరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మోకు ముస్తాదులకు పూజలు నిర్వహించి



అష్టదిగ్బంధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు చేవగోని వెంకటేష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శ్రీశైలం గౌడ్, సహాయ కార్యదర్శులు మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తోర్పునూరి బాబు గౌడ్, కోశాధికారి ఉష్కాగుల రమేష్ గౌడ్, సలహాదారులు తోర్పునూరి మల్లేశం గౌడ్, ప్రచార కార్యదర్శులు ఉడుగు మల్లేశం గౌడ్, తోర్పునూరు మల్లేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి చెరుకు లింగస్వామి గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి వరగంటి మహేందర్ గౌడ్, సభ్యులు రాజపేట అశోక్ గౌడ్, పేరేపల్లి స్వామి గౌడ్, బోడిగ బాలకృష్ణ గౌడ్, వర్కాల పాండు గౌడ్, తోర్పునూరి శ్రీనివాస్ గౌడ్, చెరుకు సత్యనారాయణ గౌడ్, వర్కాల రవి గౌడ్, ఉస్కాగుల శ్రీశైలం గౌడ్, బొంగు రమేష్ గౌడ్, సలహాదారులు బొంగు జంగయ్య గౌడ్, ఉడుగు ఇస్తారి గౌడ్, పాలకూర్ల స్వామి గౌడ్, ఉష్కాగుల దశరథ గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, మారూపాక సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కోదాడ డీఎం

**కోదాడ,నవంబర్ 14(నినాదం న్యూస్):** కోదాడ ఆర్టీసి డిపోలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోదాడ డిపో మేనేజర్ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ డిపో పరిధిలోని ప్రయాణికులు ఆర్టీసీ బస్సులకు సంబంధించిన సూచనలు, సలహాలు, సమస్యలను తెలపాలన్నారు. పైన సూచించిన సమయంలో 9959226302 నంబర్కు కాల్ చేయాలని ఆయన కోరారు.



# చెట్టు కొమ్మ మీద పడి వ్యక్తి మృతి

**కోదాడ (రూరల్), నవంబర్ 14(ని నాదం న్యూస్):** చెట్టు కొమ్మ మీద పడి వ్యక్తి మృతిచెందిన ఘటన కోదాడ మండలం గణపవరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థుల తెలిపిన వివరాల ప్రకారం.. గణపవరం గ్రామానికి చెందిన జక్కంపూడి కొండయ్య (45) కోత మిషన్తో చెట్టును కట్ చేస్తున్నాడు. ఈ క్రమంలో కొమ్మ విరిగి అతని మీద పడింది. దీంతో అక్కడికక్కడే చనిపోయాడు. కొండయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి



# ట్రినిటి పాఠశాలలో బాలల దినోత్సవం



**చౌటుప్పల్, నవంబరు 14 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవిబి కృష్ణారావులు పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు తమ చిన్నతనం నుండే దేశభక్తి పెంపొందించుకోవాలని కోరారు. దేశం తనకేం చేసిందని కాకుండా మనం దేశానికి ఏం చేశామని అనుకోవాలని అన్నారు. పిల్లలకు దేశభక్తిపై వ్యాసరచన ,చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు తోడ్పడాలి



**కోదాడ( అనంతగిరి),నవంబర్ 14(నినాదం న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు తోడ్పడాలని రాష్ట్ర మహిళా సమైక్య అధ్యక్షురాలు సృజన పేర్కొన్నారు. గురువారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో ఏర్పాటుచేసిన మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమే మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పాటుపడతామని బేటీపడావో- బేటీ బచావో అనే నినాదాలతో పెద్ద పెద్ద పోస్టర్లు పెట్టారని, కానీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఈనెల 23,24 తేదీలలో హైదరాబాదులో నిర్మాణ కౌన్సిల్ ఉన్నందున మండల వ్యాప్తంగా నిర్మాణ కమిటీలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్ధం కృష్ణారెడ్డి, కార్యదర్శి వీరబాబు మహిళలు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో కొనసాగుతున్న అన్నదానం

## -32వ రోజు సైతం అన్నదానానికి తరలివచ్చిన అయ్యప్ప స్వాములు

**కోదాడ (అనంతగిరి),నవంబర్ 14(నినాదం న్యూస్):** తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్నట్లు ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. గురువారం32,వ రోజు దాతలుగా అనంతగిరి వాస్తవ్యులు జాస్మిన్, జరీనా, నారపరాజు రామారావు జ్ఞాపకార్థం కొండపల్లి శ్రీవాత్సవ్ (అమెరికా), అనంతగిరి వాస్తవ్యులు జగ్గాని శ్రీను వ్యవహారించారు. ఈ ,కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, యరసాని కుమార్, యరసాని రవి,ఈదుల యాదగిరి ,గాదం శ్రీను,రాందాస్, కతిమాల మధు ,220 మందికీ పైగా అయ్యప్ప లు పాల్గొన్నారు...



# గ్రామాల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం న్యూస్) :** వీణవంక మండలనికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్ డి ఫ్ )కింద 78లక్షలు 50 వేల రూపాయలు సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, హైమాక్స్ లైట్ల కింద జిల్లా ఇన్చార్జ్ మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయడం జరిగిందని వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల అభివృద్ధికి నిధుల మంజూరు కి సహకరించిన రవాణా శాఖ మంత్రి మంత్రి,పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. గత 6 నెలలకు ముందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నర్సింగాపూర్, బేతిగల్,గన్ముకుల, మామిడల పల్లి ,హిమ్మత్ నగర్,పోతిరెడ్డి పల్లి గ్రామాలకు 10 లక్షల చొప్పున సీసీ రోడ్డు మంజూరు అయి పూర్తి చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ ఒడ్డ పల్లి కొమురయ్య, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్ గెల్లు కొమురయ్య తదితరులు పాలుగొన్నారు. 1, కోర్కల్ గ్రామానికి 10 లక్షలు 2, మల్లారెడ్డి పల్లె గ్రామానికి 5 లక్షలు 3, రెడ్డిపల్లి గ్రామానికి 10 లక్షలు 4,వల్ల పూర్ గ్రామానికి 10 లక్షలు 5, లక్ష్మక్క పల్లె గ్రామానికి 5 లక్షలు 6, చల్లూరు గ్రామానికి 5 లక్షలు 7, మామిడాల పల్లి గ్రామనికి 5 లక్షలు 8, బ్రాహ్మణపల్లి గ్రామానికి 5 లక్షలు 9, నర్సింగాపూర్ గ్రామానికి 10లక్షలు సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ లు10, హిమ్మత్ నగర్ 3 లక్షలు 11, గన్ముక్కల గ్రామానికి 3 లక్షలు 12, నర్సింగాపూర్ గ్రామానికి 1. లక్ష 50 వెలు 13, ఎల్బాక గ్రామానికి 1లక్ష 50 వెలు14, గంగారం గ్రామా నికి 1లక్ష 50 వెలు 15, వల్బాపూర్ గ్రామా నికి 1లక్ష 50 వేలు ఐమాక్స్ లైట్లు మంజూరయ్యాయి.

# ఘనంగా బాలల దినోత్సవం




**కోదాద,నవంబర్ 14(నినాదం న్యూస్):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. గురువారం కోదాద పట్టణంలోని గ్రేస్ వ్యాలీస్ ఐడియల్ స్కూల్ లో భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు పాఠశాల ప్రిన్సిపల్ సైమునా మైమునా బషీద్ పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# గ్రేస్ వ్యాల్యూస్ ఐడియల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**కోదాద,నవంబర్ 14(నినాదం న్యూస్):** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. గురువారం కోదాద పట్టణంలోని గ్రేస్ వ్యాలీస్ ఐడియల్ స్కూల్ లో భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు పాఠశాల ప్రిన్సిపల్ సైమునా మైమునా బషీద్ పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# ధర్మారంలో పశు వైద్య శిబిరం



**భీమదేవరపల్లి నవంబర్ 14 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవ రపల్లి మండలం ధర్మారం గ్రామంలో గురువారం తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం లో 60 పశువుల కు గర్భకోశ సంబందించిన వ్యాధుల కు చికిత్స, చుడి పరీక్షలు, 100 దూడల కు నట్టల మందులు, 257 పశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఇట్టి శిబిరం లో పశు వైద్యులు, డా.మాలతి, డా.రణధీర్ రెడ్డి, గోపాలమిత్ర సూపెర్వైజర్ రాంరెడ్డి, గోపాలమిత్రులు సురేందర్, రాజయ్య, చంద్రమౌళి మరియు సిబ్బంది రవీందర్, సుదీర్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యేను పరామర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, నవంబర్ 14 (నినాదం న్యూస్):** పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావును గురువారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పరామ ర్శించారు.ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు సతీమణి పావని తండ్రి పర్వతనేని మాధవరావు బుధవారం రా జన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లిం గన్నపేటలోని తన స్వగ్రామంలో మృతి చెందా డు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో చెన్నూర్ ఎమ్మె ల్యే పరామర్శించారు.

# మల్కాజ్గిరి అభివృద్దే లక్ష్యం

## -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవంబర్ 14( నినాదం న్యూస్):** ఎన్నికల సమయంలో మల్కాజ్గిరి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే తమ లక్ష్యమని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడా లో 17 లక్షల రూపాయల వ్యయంతో రూపొందించిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే మన రాజశేఖర్ రెడ్డి. కార్పొరేటర్ మేకలసునీతరాముయాదవ్ తో కలిసి గురువారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా చేసి చూపిస్తానన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, జిహెచ్ఎంసి ఏఈ దివ్య, జ్యోతి ,మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఐలాండ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**అల్వాల్, నవంబర్ 14 (నినాదం న్యూస్):** కార్తీక మాస గురువారం, వైకుంఠ చతుర్దశి పురస్కరించుకొని రాంనగర్ లోని సాయిబాబా మందిరంలో ఐలాండ్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత ఐ క్యాంపు నిర్వహించారు కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆలయ చైర్మన్ బబ్లు తో కలిసి ప్రారంభించారు. ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షల నిర్వహించుకున్నారు. ఐలాండ్ హాస్పిటల్ కృష్ణ కాంత్ అరవింద ,అర్చకులు శ్రీధర్, సందీప్ లక్ష్మక్క, ప్రేమ్ కుమార్, దేశమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తదనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**భీమదేవ రపల్లి నవంబర్ 14 (నినాదం న్యూస్):** హుస్నా బాద్ నియోజ కవర్గం లోని భీమదేవరపల్లి మండలంలో రామ్ నగర్ ముల్కనూర్ గ్రామాలలో గురువారం రోజు ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిదేవరపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనమైన కొమురయ్య, రాంనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సయ్యద్ బాషా, మాజీ సర్పంచ్ పొర్నంది వెంకటయ్య, వల్లెపు మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆలయ పాలకవర్గాల్లో నాయీ బ్రాహ్మణులను సభ్యులుగా నియమించాలి

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతీ ఆలయ పాలకవర్గంలో నాయీబ్రాహ్మణుడు సభ్యుడిగా ఉండే విధంగా ప్రత్యేక జీవో ఇచ్చింది
- గుంజపడుగు హరిప్రసాద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక




**కరీంనగర్, నవంబర్ 14(నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం నాయీబ్రాహ్మణులు ప్రతి గుడికి చేస్తున్న సేవలను గురించి ఇక్కడ వేసే ఆలయ కమిటీలలో విదిగా ఒక నాయీబ్రాహ్మణ సభ్యుడు ఉండే విధింగా ప్రత్యేక జీవో ఇవ్వాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక గుంజపడుగు హరిప్రసాద్ గురువారం రోజున విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. అంధ్రప్రదేశ్ ప్రభత్వం అక్కడి నాయీ బ్రాహ్మణులకు గుడితో ఉన్న ప్రాధాన్యతను గ్రాహించే ప్రతి గుడిలో పాలకవర్గ సభ్యులుగా నాయీ బ్రాహ్మణులు ఉండే విధంగా ప్రత్యేక జీవో ను ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మధ్యలో కలియుగ దైవమైన తిరుమల తిరుపతి దేవస్థానానికి రెండవ సారి టిటిడి పాలకవర్గ సభ్యుడిగా నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించేందుకు అక్కడి ప్రభుత్వానికి తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాము అని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రెండు రోజుల కిందట 20 ఆలయాలకు పాలకమండలి నియమించాలని దేవాదాయశాఖ ఒక నోటిఫికేష న్ ఇచ్చింది. ఇచ్చినటువంటి నోటిఫికేషన్ రద్దు చెయ్యాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. నాయీబ్రాహ్మణలకు ఆలయానికి వృత్తిధర్మమైన సంబధం ఉంది ఈ రాష్ట్రంలో నాయీబ్రాహ్మణుడు సేవలు చేయని గుడి అంటు ఉండదు. ప్రతి ఆలయంలో మా నాయీబ్రాహ్మణుడు సభ్యుడిగా ఉండటం ద్వారా ఆలయంలో నాయీబ్రాహ్మణులు ఎదుర్కుంటున్న సమస్యలు మరి ముఖ్యంగా కళ్యాణకట్టలలో ఉన్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకునే పరిష్కారం చేసే అవకాశం ఉంటుంది నాయీబ్రాహ్మణులకు రాజకియంగా తగ్గిన గుర్తింపు వస్తుందని వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నాయీబ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత దొరుకుతుంది కాని తెలంగాణలో మాత్రం నాయీబ్రాహ్మణులకు కనీస గుర్తింపు ఇవ్వడం లేదు ఇక్కడి ప్రభుత్వం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజయ్ కుమార్ జిల్లా నాయకులు మల్లెంకి శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, గడ్డం అంజన్న, అదిములం మహేష్, కోత్వల అశోక్, గుంజపడుగు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హై కోర్టులో పూల్లూరి స్వప్న కేసు గెలుపు

- ఏఎంసీ చైర్మన్‌గా తొలి విజయం
- ప్రజల ఆశీస్సులతో ఈ స్థాయికి వచ్చాం
- మీడియాతో ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ గా పుల్లూరి స్వప్న,తో పాటు పాలకవర్గ డైరెక్టర్లను నియమించింది. ఇట్టి విషయాన్ని, కొందరు హైకోర్టులో పూల్లురి స్వప్న పై తప్పుడు దృవీకరణ పత్రాలతో హైకోర్టులో పిటిషన్ వేశారు. పూల్లూరి స్వప్న బీసీ మహిళ అని కొందరు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు ప్రభుత్వాన్ని వివరణ కోరారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వం మార్కెట్ శాఖ అధికారులను పూర్తి ఆధారాలతో హైకోర్టుకు సమర్పించాలని కోరారు. పుల్లూరి స్వప్న పాఠశాలలో చదివిన సర్టిఫికెట్స్ తో పాటు రెవెన్యూ, అధికారుల ఇచ్చిన ధ్రువీకరణ, పత్రాలు, అలాగే వావిలాలలో మాదిగ రిజర్వేషన్ లో యం.పి.టీ. సి.గా గెలిచిన ఎలక్షన్ అధికారులు ఇచ్చినటువంటి ధ్రువీకరణ పత్రాలు, వ్యవసాయ శాఖ, పట్టా పాస్ బుక్కుల తో పాటు వివిధ రకాల ఒరిజినల్ పత్రాలను హైకోర్టులో అందజేశారు. అందులో ఉన్న పత్రాలను పరిశీలించిన జడ్జి గారు, పుల్లూరి స్వప్న బీసీ మహిళ కాదని , మాదిగ కులస్తురాలుగా ధ్రువీకరణ పత్రాలు ఉండడంతో హైకోర్టు స్వప్నకు అనుకూలంగా కేసును తీర్పునిచ్చారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వేసిన కేసును హైకోర్టు కొట్టివేసింది.

# నెహ్రూ ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలి

- డీసీపీ కార్యాలయంలో చాచా నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, నవంబర్ 14(నినాదం న్యూస్) :** దేశ స్వాతంత్ర్యం కోసం ఏంతో కష్టపడి, దేశ స్వాతంత్యనతారం సైతం దేశ మొట్టమొదటి ప్రధానిగా దేశానికి ఎంతో సేవచేసిన మహనీయులు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారి సేవలను భారత జాతి ఎన్నడూ మరిచిపోలేదని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నేడు నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్క రించుకుని డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని నవంబర్ 14న భారతదేశమంతటా బాలల దినోత్సవంగా జరుపుకుంటామని గుర్తు చేసారు. నేటి బాలలే రేపటి పౌరులని గుర్తు చేసేదే బాలల దినోత్సవమని అన్నారు. అయన ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పద్మకర్ రెడ్డి, తాజోద్దీన్, గడ్డం విలాస్ రెడ్డి, ధన్ను సింగ్, మహాలక్ష్మి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ నేత

- మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత
- ఐదువేల ఆర్థిక సహాయం చేసిన బీఆర్ఎస్ నేత వెంకటేష్



**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండలం బూజునూరు గ్రామానికి చెందిన దుంద్ర లత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన ఇల్లంతకుంట మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సరిగోమ్ముల వెంకటేష్. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, లత మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం మృతురాలి పిల్లలను పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జగన్ మాజీ ఉపసర్పంచ్ గజ్జి కుమార్ యాదవ్ నాయకులు చంద్రయ్య సాంబయ్య విజయ్ కిరణ్ కుమార్ ఓదెలు అనీలు రఘు కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

- నెహ్రూ ఆశయాలతో ముందుకు సాగాలి
- పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్



**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం న్యూస్) :** నేటి బాలలే రేపటి పౌరులని పిల్లల బంగారు భవిష్యత్తుకు పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంటి వద్ద కుటుంబ సభ్యులు శ్రద్ధ తీసుకోవాలని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం జమ్మికుంట లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ఆమె చిల్డ్రన్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ, పిల్లలు దైవంతో సమానమని వారికి సరైన విధంగా బోధన చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అలాగే ఇంటిదగ్గర క్రమశిక్షణతో పాటు పెద్దలను గౌరవించే విధంగా తల్లిదండ్రులు ఇప్పటి నుండే పిల్లలకు అలవాటు చేయాలని ఆమె తెలిపారు. భారత మాజీ ప్రధాని చాచా నెహ్రూ కు పిల్లలంటే ఎంతో ఇష్టమని ఆయన జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సుధాకర్ నాయకులు బుర్రవాణి తేలుకుంట్ల రజిత పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కొడంగల్ నినాదం :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో చోటు చేసుకుంది. కొడంగల్ ఎస్ఐ జీవి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామానికి చెందిన పల్లెర్ల ఆశప్ప (40) బుధవారం తన వ్యక్తిగత పని నిమిత్తం కొడంగల్ కు వచ్చిన తాను పనులు ముగించుకుని తిరుగుప్రయాణంలో గ్రామానికి నడుచుకుంటూ వెళుతుండగా అతి వేగంగా, అజాగ్రతగా వెళ్తున్న టిప్పర్ ఢీ కొట్టిందనీ ఈ సంఘటనలో ఆశప్ప కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు ఆంధ్ర ప్రాంతానికి చెందిన టిప్పర్ డ్రైవర్ అశోక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన అన్నారు.

# బాధితునికి రెండు లక్షల చెక్కును అందించిన అడ్లూరి



**ధర్మారం నవంబర్ 14 ( నినాదం న్యూస్) :** మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కొడిపెల్లి సందీప్ ఇటీవల మల్లపురం వద్ద ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రం లో ప్రమాదశాత్తూ విద్యుత్ఘాతంతో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ మరియు సొసైటి అధ్యక్షుడు నోముల వెంకట్ రెడ్డి తో మాట్లాడి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. అట్టి 2 లక్షల రూపాయలకు సంబంధించిన చెక్కును గురువారం మల్లాపూర్ గ్రామంలో లక్ష్మణ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ మరియు సొసైటి చైర్మన్ వెంకట్ రెడ్డి తో కలిసి సందీప్ కుటుంబానికి అందజేసారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కు సందీప్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, పత్తిపాక నర్సింగాపూర్ మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గంధం మహిపాల్ బద్దం గంగారెడ్డి, మల్లాపురం మాజీ సర్పంచ్ గంధం మల్లయ్య గంధం నారాయణ, మల్లయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

- పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి
- ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్



**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం న్యూస్) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగర వెయ్యాలని బిజెపి నాయకుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట మండల మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. వారం మండలంలో ని కోరపల్లి గ్రామంలో బిజెపి ఆన్లైన్ సభ్యత్వం క్రియాశీల సభ్యత్వం నమోదు వర్క్ షాప్ కార్యక్రమంపై మాట్లాడుతూ కార్యకర్తలు సభ్యత్వం చేయడంలో ముందున్నారని ఇదే ఉత్సాహంతో ముందుకు కొనసాగుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానికులు గెలుపు కోసం పనిచేయాలని వారు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం పై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారని అందుకు అనుగుణంగా కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే గెలుపు నల్లేరు మీద నడికే అని బిజెపి సభ్యత ఇంచార్జ్ ఆకుల రాజేందర్ మాజీ జెడ్పిటిసి, బిజెపి నాయకులు శ్రీరామ్ శ్యామ్ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలు సంఘటిత శక్తిగా కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలుపుతూ వారి వద్దకు తీసుకెళితే ప్రతిపక్ష పార్టీలకు స్థానం ఉండదని వారన్నారు. తదనంతరం 300 పైన సభ్యత్వం చేసిన కార్యకర్తలైనటువంటి మేడిపల్లి సమ్మయ్య, పుల్లూరు ఈశ్వర్, రుద్రవరం శివానంద చారి లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, శ్రీరామ్ శ్యామ్, పుల్లూరు ఈశ్వర్, కనబోయిన సమ్మయ్య, మేడిపల్లి సమ్మయ్య, తోడి గణేష్, పుట్టాల మల్లేష్ ,గుడ్ల రాజ్ కుమార్, బండారి శ్రీనివాస్, దుగ్గల రవి, రుద్రవరం సదాశివచారి, మల్లేశం, తిరుపతి, రాజమౌళి, తతలు పాల్గొన్నారు

# కమిషనర్‌తో కూరగాయల వ్యాపారుల వాగ్వివాదం

- పాత స్థలం ఖాళీ చేయాలని కమిషనర్ ఆదేశాలు
- ప్రాణాలైనా అర్పిస్తాం ఇక్కడ నుండి వెళ్ళం
- కమిషనర్‌తో కూరగాయల వ్యాపారులు





**జమ్మికుంట, నవంబర్ 14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్డులో గల కూరగాయల మార్కెట్ ను అక్కడి నుంచి తరలించాలని కమిషనర్ వ్యాపారులతో చెప్పగా కమిషనర్ తో వారు వాగ్వివాదానికి దిగారు. జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్డులో గల పాత కూరగాయల మార్కెట్లో కూరగాయలు విక్రయించే వారిని గతంలో ఖాళీ చేయించి అక్కడి నుండి పాత వ్యవసాయ మార్కెట్లో రెండు కోట్లతో నిర్మితమైన కూరగాయల మార్కెట్ ను అప్పగించడం జరిగింది. ఆ మార్కెట్ కు ప్రజలు రాకపోవడంతో తమ వ్యాపారం దెబ్బతింటుందని తిరిగి పాత కూరగాయల మార్కెట్ లోనే తమ వ్యాపారం కొనసాగించుకునేలా చర్య తీసుకోవాలని ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేసుకున్నారు. ఈ మేరకు స్పందించిన మంత్రి ఆ స్థలంలోనే నూతన కూరగాయల మార్కెట్ కట్టేందుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు అక్కడ వ్యాపారం చేసుకోవాలని పేర్కొన్నారు. దీంతో కొద్ది మంది కూరగాయల వ్యాపారులు పాత వ్యవసాయ మార్కెట్ నుండి గతంలో కూరగాయల విక్రయించిన స్థలంలోనే తాత్కాలికమైన నిర్మాణాలు చేసుకొని కూరగాయలు విక్రయిస్తున్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ పాత కూరగాయల మార్కెట్ కు వచ్చి అక్కడ వేసిన ఫినిషింగ్ ఎందుకు తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పాత వ్యవసాయ మార్కెట్లో కూరగాయల వ్యాపారం కొనసాగించాలని సూచించారు. దీంతో అక్కడ ఉన్న కొంతమంది వ్యాపారులు తమ వ్యాపారం అక్కడ సరిగా సాగడం లేదని దీనివల్ల మేము ఆర్థికంగా ఇబ్బంది పడి రోడ్డున పడుతున్నామని మా బాధలను పట్టించుకోని మాకు సరియైన స్థలంలోనే కూరగాయలు అమ్ముకునేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ కోరపల్లి రోడ్డులో వ్యాపారం కొనసాగించడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలగడంతో పాటు ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ఈ మార్గంలో ప్రమాదాలు జరిగినట్టయితే ఆ బాధ్యతను కూరగాయల వ్యాపారులే భరించవలసి వస్తుందని వెల్లడించారు. మరో మూడు కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించడం జరుగుతుందని కూరగాయల వ్యాపారుల కోసమే మొత్తం దాదాపు 5 కోట్ల రూపాయల నిధులు కేటాయించి పట్టణ ప్రజలకు అనుకూలంగా ఉండే అన్ని రకాల సౌకర్యాలతో కూరగాయల మార్కెట్ నిర్మించడం జరుగుతుందని వెల్లడించారు. కోర్టుకు వెళ్లినప్పటికీ కోర్టు సైతం వారికి కేటాయించిన స్థలంలోనే వ్యాపారం చేసుకోవాలని తీర్పును ఇచ్చిన ఆ తీర్పును కాదని వ్యాపారులు పాత మార్కెట్లో కూరగాయలు అమ్మడం సరైనది కాదని, వెంటనే ఈ స్థలాన్ని ఖాళీ చేసి కూరగాయల వ్యాపారులకు కేటాయించిన స్థలంలో కూరగాయలు విక్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి పలువురు మున్సిపల్ సిబ్బంది కూరగాయల వ్యాపారులు ఉన్నారు.

**ప్రాణాలైనా అర్పిస్తాం స్థలాన్ని మాత్రం ఖాళీ చేయం.**
**కమిషనర్‌తో వ్యాపారులు.**

కొత్తగా నిర్మించిన రైతు బజార్లో దుకాణాలు పెట్టుకుంటే పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్టపోయామని ప్రజలు అక్కడికి రావడానికి అనాసక్తి చూపెడుతున్నారని అందుకే తిరిగి పాత స్థలంలోనే కూరగాయలు అమ్ముకుంటున్నమని మా పరిస్థితి అర్థం చేసుకొని అధికారులు సహకరించాలని కూరగాయల వ్యాపారులు కోరారు. ఇక్కడికి వెళ్లి మమ్మల్ని ఖాళీ చేపిస్తే మాకు చావే గతి అని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ అన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ జనం రాకపోతే తెచ్చిన కూరగాయలు కుళ్ళిపోతున్నాయని ఈ నష్టాన్ని ఎవరు భరించాలి అని వారు అడిగారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్తే మాకు న్యాయం చేస్తానని చెప్పాడని ఆయన హామీ ఇస్తేనే ఇక్కడ కూరగాయలు అమ్ముకుంటున్నామని మా వల్ల ఎవరికి ఇబ్బంది కలగదని ప్రజలకు పార్కింగ్ ఇబ్బంది లేకుండా కూరగాయలు అమ్ముకుంటామని మా కడుపులు కొట్టొద్దు అని వాళ్లు అధికారులను వేడుకున్నారు.

# నేటి బాలలే రేపటి భవితకు బాటసారులు

**అల్వాల్, నవంబర్ 11 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి నియోజకవర్గం135 వెంకటాపురం డివిజన్లో భారత దేశ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు మరియు బాలల దినోత్సవ వేడుకలు సుభాష్ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్ గ వెంకటాపురం డివిజన్ జనరల్ సెక్రెటరీ శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన వెంకటాపురం డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ టిఎన్ సంజీవ్ కుమార్, రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రాల సంతోష్ సాగర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందకుమార్, సాయికుమార్, సుధాకర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, నారాయణ గౌడ్, కుమార్, రాజ్ కుమార్, జనార్ధన్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ,అంజద్ భాయ్ , పాషా బాయ్, , ప్రదీప్, శ్రీకాంత్, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి , స్కూల్ ఉపాధ్యాయలు , రఘునందన్ , అన్నపూర్ణ, రామినాయుడు, రాజు, తదితరులు పాల్గొన్నారు.టిఎన్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు భారతదేశాన్ని అగ్రగామిగా నిలవాలంటే నేటి చిన్నారులే రేపటికి ఆదర్శమని కొనియాడారు.




# ఐపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఎగ్జిబిషన్

- ప్రిన్సిపల్, చైర్మన్ మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్



**సుల్తానాబాద్,నవంబర్ 14 (నినాదం న్యూస్ ):** సుల్తానాబాద్ మండల కేంద్రం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా విభిన్నమైన పెయింటింగ్స్ వేసి వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఈ సం దర్భంగా ఐపీఎస్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ,పిల్లల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించామని,పిల్లలు చాలా అద్భుతమైన పెయింటింగ్స్ వేశారని అన్నా రు. పిల్లలందరికీ బా లల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలోఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కస్తూరిబా బాలికల పాఠశాలలో బాలల దినోత్సవం

**- ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది బాలికలకు ప్లేట్లు అందజేత**



**మహేశ్వరం, నవంబర్ 14 (నినాదం న్యూస్)** : కడ్తాల్ కస్తూరిబా రెసిడెన్షియల్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది బాలికలకు స్టీల్ ప్లేట్లను ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రధానోపాధ్యాయులు అనిత ఉపాధ్యాయుల సమక్షంలో బాలికలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించి వారు మాత్రమే చదువుకుంటారని వారికి తమ ట్రస్ట్ ద్వారా సహాయం చేయడం తమకెంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థినిలు ఉన్నత స్థాయికి ఎదిగి రానున్న రోజుల్లో వారు కూడా బడుగు బలహీన వర్గాలకు ఏదో ఒక రకంగా సహాయం చేయాలని సూచించారు. అనంతరం సరదాగా విద్యార్థులతో కాసేపు వారి సాధకబాధకాలను పంచుకున్నారు. తమకు ఏ రకమైనటువంటి ఇబ్బందులు వచ్చిన తీర్చడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఉందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి డైరెక్టర్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మంగళపల్లి నరసింహ లక్ష్మణాచారి పాండు రామచంద్రయ్య వెంకటేష్ శ్రీకాంత్ శ్రీను రాజు జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవ వేడుకలు



**మహేశ్వరం, నవంబర్ 14 (నినాదం న్యూస్)** : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంథాల వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. గురువారం రంగారెడ్డి జిల్లా గ్రంథాల చైర్మన్ తెలుగు ఎలు గంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మనోజ్, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ పల్లి రాఘవేందర్ రెడ్డి, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి మేయర్ పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ జ్ఞానం బండారం విద్యార్థులకు రాబోయే తరాలకు ఉపయోగపడే గ్రంథాలయం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. పుస్తకాలు సాంకేతిక పరిజ్ఞానం పెంపుదించుకోవడం కంప్యూటర్ యుగాన్ని కంటే రాబోయే తరాలకు నిత్యం పుస్తకాలు ప్రజలను జంతువు మంచి జ్ఞానం ఉంటే రాజకీయ నాయకుడు అవసరం లేదని పరిపాలన ఆర్థికంగా సాంఘికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే పుస్తకాలు గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు పుస్తకాలే అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : కేఎల్ఆర్



**మహేశ్వరం, నవంబర్ 14 (నినాదం న్యూస్)** : మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి కేఎల్ఆర్ తుక్కుగూడ పరిధిలోని కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గురువారం ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ, "సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సాయం అందించడం ఎంతో గొప్ప విషయం. ఈ సహాయం ద్వారా ప్రజల జీవితాలను సులభతరం చేయడం మన బాధ్యత ప్రజల కోసం పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను," అని అన్నారు.
మహేశ్వరం నియోజకవర్గంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, ముఖ్యంగా వైద్య ఖర్చుల నిమిత్తం అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా, వారికి ఒక నమ్మకం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. "ఈ సహాయం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి మేము చేయూత అందిస్తామని, భవిష్యత్తులో మరింత సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటామని" కేఎల్ఆర్ స్పష్టం చేశారు.
మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ చెక్కులు అందజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొందిన లబ్ధిదారులు కేఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.
నియోజకవర్గం స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బాధితులు అభిమానులు పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### దేశంలో గత వైభవాన్ని సంతరించుకుంటున్న

# సహకార సంఘాలు

**- కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావు**



**కరీంనగర్, నవంబర్ 14(నినాదం న్యూస్)** : కరీంనగర్ డిసిసిబి 2023-24 సంవత్సరానికి గానూ ఆల్ రౌండ్ పనితీరుకు గాను నాఫ్సకోబు అఖిల భారత మొదటి ఉత్తమ డీసీసీబీ అవార్డును అందుకుంది. కరీంనగర్, నవంబర్ 14, 2024: కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో దేశంలో సహకార సంఘాలు తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించు కుంటున్నాయని నాఫ్స్కాబ్, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. 138 సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ భారతదేశంలో తన సాధారణ సభను నిర్వహించిందని, మొదటిసారిగా ఐసిఎ తన సాధారణ సభను నవంబర్ 25 నుండి 28 వరకు న్యూఢిల్లీలో నిర్వహించనుందని గుర్తు చేశారు. ఐసిఎ అసెంబ్లీ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. అదేవిధంగా, ఈ 21వ శతాబ్దంలో కూడా అభివృద్ధికి సహకార సంఘాల ప్రాముఖ్యత ఔచిత్యాన్ని గ్రహించి, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2025ని అంతర్జాతీయ సహకార సంవత్సరం ఐవైసి గా ప్రకటించింది. 71వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా రవీందర్ రావు పట్టణంలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో కోఆపరేటివ్ జెండాను ఎగురవేసి, కోఆపరేటివ్ గీతాలాపన చేసి వేడుకలను రావు ప్రారంభించారు. ఆయన మొదటి ప్రధాని పాండి జవహర్లాల్ నెహ్రూ, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నాఫ్సకబ్ చైర్మన్ మాట్లాడుతూ, సహకార సంఘాలను ప్రోత్సహించడం ద్వారా ప్రతి గ్రామంలో ఒక గ్రామ పంచాయతీ, ఒక సహకార సంఘం పాఠశాలతో మహాత్మాగాంధీ కలలుగన్న 'గ్రామీణ స్వరాజ్యం' సాకారానికి నెహ్రూ కృషి చేశారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంస్కరణలు తీసుకురావడం ద్వారా సహకార సంస్థల్లో పురోగతి సాధించిందని, ఇప్పుడు అమిత్ షా నేతృత్వంలో ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సహకార సంఘాల బలోపేతం అవుతాయాన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ పింగళి రమేష్, డైరెక్టర్ ఎం రామచంద్రరావు, మందాటి సాగర్, అలువల్ కోటయ్య, భూపతి సురేందర్, ఎల్లంకి రమేష్, డీసీఓ రామానుజాచార్య, డీఆర్ఓఎస్డీ రామ్మోహన్, కోఆపరేటివ్ ఇన్స్ట్రక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు బి శ్రీధర్, ఎండీ రియాజుద్దీన్, యూనియన్ అధ్యక్షుడు జి హనుమంతరావు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీని ఆదరించండి, డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**- జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 14 (నినాదం న్యూస్)** : సురక్షితమైన ప్రయాణానికి ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని, ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కె. ఆంజనేయులు ప్రకటనలో కోరారు. డిసెంబర్ 15 శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జీడిమెట్ల ఆర్టీసీ డిపో పరిధిలోని జీడిమెట్ల,గండి మైసమ్మ ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలకు సంబంధించి తమ సమస్యలతో పాటుగా సూచనలు, సలహాలను తెలిపేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని సూచించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు 9959226150 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలాని డిపో మెనేజర్ వివరించారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులకు విజ్ఞప్తిచేశారు.

## ఎస్సీ వర్గీకరణతోనే దళితులకు సమన్యాయం

**- డీఎస్పీ మండల కన్వీనర్ బొంకూరి రాజు**



**ఎల్కతుర్తి/భీమదేవరపల్లి నవంబర్ 14 (నినాదం న్యూస్) :** ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఏకపక్షంగా కొన్ని కులాలే చేజిక్కించుకుంటున్నాయి జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి వచ్చే విధంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని ధర్మ సమాజ్ పార్టీ ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చట్టాన్ని వెంటనే చేస్తానని,అప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకు ఆర్డినెన్స్ తీసుకువచ్చి వర్గీకరణ అమలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోతున్నారు. ఇప్పటికే డిఎస్సీ నియామకాలలో గ్రూప్ 1 నోటిఫికేషన్ లో అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణ చట్టం చేసేంతవరకు కొత్త నోటిఫికేషన్లు ప్రభుత్వం ఇవ్వకూడదన్నారు దళిత కులాల మధ్య అసమానతలు తొలగాలంటే వర్గీకరణ పక్కాగా అమలు జరగాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిషన్ లు అన్నీ వర్గీకరణకు అనుకూ లంగా నివేదికలు ఇచ్చాయన్నారు. ఇప్పటివరకు యూనివర్సిటీ మెట్లు ఎక్కని ప్రభుత్వ ఉద్యోగం అంటే ఏంటో తెలియని దళిత కులాలు దాదాపుగా 45 పైగే ఉన్నాయి వర్గీకరణ ద్వారానే దళితులందరికీ సమన్యాయం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి దళితులందరికీ సమాన అవకాశాలు అందేలా చూడాలని ధర్మసమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటిపరీక్షలు




**కొడంగల్ నినాదం :** లయన్స్ క్లబ్ ఆఫ్ కొడంగల్ వారి ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి సమస్యలు ఉన్నవారు దాదా పుగా30 మందికి పైగా పాల్గొని కళ్ళ పరీక్షలు చేయించుకున్నారు. సమ స్య తీవ్రతను బట్టి కంటిచూపు మందగించిన వారిని మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు నిర్వాహ కులు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు మునీర్ ఖాద్రి, లయన్ నెహ్రూ నాయక్, లయన్ వడ్డే భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలోని మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుంది

**- చలసాని భారతి**



**కుత్బుల్లాపూర్, నవంబర్14 (నినాదం న్యూస్) :** ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిజాంపేట వాసవి హాస్పిటల్స్ సహకారంతో మహిళలకు గైనకాలజీకి సంబంధించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనదని, కుటుంబంలోని స్త్రీ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ దిశగా మహిళా ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం ( ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ) ఎల్లప్పుడూ క్రుషి చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో భారతి, శ్రీలత (ప్రధాన కార్యదర్శి), పద్మకాంతి (వైఎస్ ప్రెసిడెంట్), ఫణి, సుజాత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో బాలల దినోత్సవ వేడుకలు






**కుత్బుల్లాపూర్, నవంబర్14 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో నెహ్రూ జన్మదినాన్ని పురస్కరిం చుకొని బాలల దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి . మల్లేశ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాచా నెహ్రూకు చిన్న పిల్లలు అంటే ఎంతో ఇష్టం కనుక ప్రతిరోజు నెహ్రు చిన్న పిల్లలతో ఆడుకోవడా నికి కొంత సమయం కేటాయించే వారన్నారు. పిల్లలపై నెకురుకు ఉన్న మక్కువ కారణంగా ఆయన జన్మదినం రోజున ప్రతిఏటా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. చిన్నతనం నుండి చక్కటి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్య, విజ్ఞానాన్ని పెంపొందించుకొని క్రమశిక్షణ గల విద్యార్థులుగా ఎదిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చిన్నారులు చేసిన మార్చ్ ఫాస్ట్, ఫిజికల్ యాక్టివిటీస్, డాన్స్ వంటి కార్యక్రమాలు విద్యార్థులను జిజ్ఞాసవంతులుగా తయారవుతారని తెలిపారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ సాధారణ కానిస్టేబుల్ నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరకు ఎదిగిన సీఐ మల్లేశం జీవితంలో ఉదహరించారు. సీఐ మల్లేశం విద్యార్థుల ఉద్దేశించి ఇచ్చిన సందేశాన్ని అభినందించి వారిని సన్మానించారు. టీవిఆర్ గ్రూప్ స్కూల్స్ టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్సార్ నాయక్ నగర్, టివిఆర్ మోడల్ స్కూల్ చింతల్, బిపిఎస్ రంగారెడ్డి నగర్ రంగారెడ్డి నగర్ ఒలంపియాడ్ స్కూల్ చింతల్, డి పి ఎస్ ప్లే స్కూల్ సూరారం, టి వి ఆర్ గీతాంజలి పద్మారావు నగర్ ఫేస్ టు, బీపీస్ రంగారెడ్డి నగర్ మొత్తం 7 స్కూల్స్ పాల్గొని ( పి బి ఎల్ ) లిటరరీ అండ్ గేమ్స్ కాంపిటీషన్ అట్టహాసంగా ప్రారంభించుకున్నా రు. టీవీఆర్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సహకార సంఘాల పాత్ర కీలకమైనది

**- జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ కడారి అయిలన్న కురుమ**

**కరీంనగర్, నవంబర్ 14(నినాదం న్యూస్) :** 71వ భారత సహకార వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20వ తేది వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గ్రామ స్థాయిలోని ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, పర్సన్ ఇన్చార్జీలు ఈ వారం రోజులపాటు సహకార జెండాలను ఆవిష్కరించవలసిన అవసరం ఉన్నదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సహకార యూనియన్ జిల్లా మాజీ డైరెక్టర్ కడారి అయిలన్న కురుమ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మొదటి



రోజు 14న సహకార సంఘాలు అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను వివరించడం, 15న నూతన ఆవిష్కరణలు, సాంకేతిక సుపరిపాలన, 16న వ్యవస్థాపకత, ఉపాధి కల్పన నైపుణ్యాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర, 17న సహకార సంస్థల వ్యాపార ప్రాయోజిత సంస్థలుగా రూపాంతం, 18న సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, 19న మహిళలు యువత బలహీన వర్గాలకు సహకారం అందించడం, 20న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన సహకార సంఘాల పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించుట ఈ సహకార జెండా పండుగ సందర్భంగా పరస్పర సహకారంతో ఒకరికి ఒకరు తోడునీడగా ముఖ్యంగా వెనుకబడిన తరగతుల వారిని ముందుకు తీసుకురావడానికి సహకార సంఘాల పాత్ర కీలకమైనదని ప్రతి సంవత్సరం ఈ సహకార వారోత్సవాలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు.

## స్వలాభం కోసం అభివృద్ధిని అడ్డుకుంటున్న వారికి అండగా ఎవరున్నారు

**- ప్రభుత్వం సరఫరా చేసే నీటిని అమ్ముకుంటున్నా పట్టించుకోని అధికారులు**

**- వాంబే గృహాలలో అక్రమంగా ఇండ్లను అమ్ముకునే వారు ఆపితే అభివృద్ధి ఆగదు**

**- అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిని తరిమి కొట్టిన స్థానికులు**




**అల్వాల్, నవంబర్ 14 (నినాదం న్యూస్) :** ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆగతని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారంకౌకురులోని భరత్ న బస్తీలో 68 లక్షల వ్యయంతో వేయనున్న సి.సి.రోడ్డు పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. కొంతమంది తమ స్వార్థం కోసం రోడ్డు పనులను నిలిపివేయాలని చూశారని కొంతమందికి మద్యం తాగించి, డబ్బుల ఆశచూపి పనులను మొదలుపెట్టకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఆగ్రహించిన భరత్ నగర్ వాసులు వారిని తరిమికొట్టి ఎమ్మెల్యేతో పనులకు శంకుస్థాపన చేయించుకున్నాను. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ఆటంకాలు సృష్టిస్తే చరిత్రలో హీనులుగా నిలిచిపోతారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజలు చైతన్యవంతులని చిల్లర రాజకీయాలు చేస్తే ఖచ్చితంగా బుద్ధి చెప్తారని అన్నారు

# రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

హైదరాబాద్,నవంబర్14(ఆర్ఎన్ఎ): రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం. ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించామని సీఎం తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. 'రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత అని,. నవీన భారత రూపశిల్పి నెహ్రూ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వర్సిటీలకు ఉపకులపతులను నియమించాం. విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ టీచర్లకు ఉన్న అర్హత ప్రైవేటు ఉపాధ్యాయులకు లేదు. అయినా పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచే బాధ్యత తీసుకుంటాం. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకోవాలి. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నాం. అనుకున్న విధంగా బాలల దినోత్సవం రోజున ఉత్సవాలు ప్రారంభించాం అన్నారు. అధికారులు జిల్లాల్లో రెండు రోజుల పాటు పాఠశాలలను పర్యవేక్షించాలి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి అన్నం పెట్టాలి. దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకునేది లేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకు పంపుతాం. గత సీఎంను ఏనాడైనా మీరు చూశారా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను ఏనాడైనా చూశారా? ఈ రోజు మీ రేవంత్ అన్న మీతో చేయి కలిపాడా.. లేదా? దేశానికి ఆదర్శంగా ఉంటామని.. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాబోమని విద్యార్థులు ప్రమాణం చేయాలని సీఎం కోరారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యార్థులు తినే ఆహారంలో కల్తీ జరుగుతోంది. విద్యార్థులు తినే భోజనంలో పురుగులు, బల్లులు వస్తున్నాయి. ఇక నుండి హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టకపోతే జైలుకు పంపుతాం. విద్యార్థులకు గ్రీన్ ఛానెల్ ద్వారా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలి. విద్యార్థులకు సన్నబియ్యంతో మంచి ఆహారం పెట్టాలి. ముఖ్యమంత్రి, మంత్రులు తినే సన్న బియ్యమే గురుకులాల విద్యార్థులకు భోజనం పెడుతున్నాం. ఎక్కడైనా విద్యార్థులకు దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో భోజనం పెడితే ఊరుకోం' అని సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని.. ఈ విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అన్నారు. ఇందులోనే కాబోయే ఇంజనీర్లు, డాక్టర్లు, ముఖ్యమంత్రులు ఉన్నారన్నారు. ఈ వేదికగా మీ కళల్ని ప్రదర్శించే అవకాశం నాడు ఇచ్చారా..? కానీ మీ రేవంత్ అన్న మిమ్మల్ని కలుసుకున్నాడు.. మీతో ఉన్నాడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు వినపడేలా విద్యార్థులు చప్పట్లు కొట్టాలని ఈ సందర్భంగా స్టూడెంట్స్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పండగ పేరుతో సారా బుడ్డతో దొరికిన వారికి శిక్ష తప్పదని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం స్థానిక ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దు

**విజయనగరం:** విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దయ్యింది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను రద్దు చేయడంతో ఈమేరకు ఉప ఎన్నిక నిలిచిపోయింది. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురామరాజుపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేశారు. అయితే, తనపై అనర్హత వేటు నిర్ణయాన్ని రఘురామరాజు హైకోర్టులో సవాలు చేసిన సంగతి తెలిసిందే. ఛైర్మన్ నిర్ణయాన్ని తప్పుపడుతూ.. ఆయనపై అనర్హత వేటు చెల్లదని హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు ఉత్తర్వులతో ఇసి నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. ఆయన ఎమ్మెల్సీగా కొనసాగవచ్చని హైకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది.

## ఎమ్మెల్యే అమనతుల్లాఖాన్‌కు ఊరట
### మనీలాండరింగ్ కేసులో బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ, నవంబర్ 14 (నినాదం):** ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్‌కు భారీ ఊరట దక్కింది. మనీలాండరింగ్ కేసులో ఆయనకు బెయిల్ లభించింది. ఢిల్లీ వక్ఫ్ బోర్డుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అమనతుల్లా ఖాన్, ఇతరులపై ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి కోర్టు నిరాకరించింది. ఈ మేరకు ఎమ్మెల్యేను జైలు నుంచి విడుదల చేయాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఢిల్లీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా ఉన్న కాలంలో జరిగిన నియామకాల్లో భారీగా అక్రమాలు జరిగాయంటూ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్‌పై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. అమనతుల్లా ఢిల్లీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు (2018-2022) చట్టవిరుద్ధంగా సిబ్బందిని నియమించారని, బోర్డు ఆస్తులను పారదర్శకత లేకుండా లీజుకు ఇచ్చారని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈడీ అధికారులు ఆయనను 13 గంటలపాటు విచారించిన తర్వాత అదుపులోకి తీసుకున్నారు. అయితే అప్పట్లో ఢిల్లీ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. రూ.15 వేల పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది. కాగా, ఆయన జైలు విడుదల కాగానే మరోసారి విచారణకు రావాలంటూ ఈడీ నోటీసులు జారీ చేసింది.

## జీడిమామిడి బోర్డు కోసం కృషి...అసెంబ్లీలో వ్యవసాయమంత్రి అచ్చన్న

**అమరావతి:** జీడిమామిడి మద్దతు ధర ప్రకటించడానికి మా వంతు కృషి చేస్తున్నామని అసెంబ్లీలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు అన్నారు. జీడిమామిడి మద్దతు ధర కోసం కేంద్రానికి లేఖ రాశానని, జీడిమామిడి పండుకు చాలా విలువ ఉందన్నారు. బైప్రోడక్టు గా చాలా ఆదాయం ఇస్తుంది. కొబ్బరి చెట్ల కోసం గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. మేం కొత్త చెట్లు ఇస్తాం లాభసాటిగా తయారు చేస్తాం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు . ఉద్దానం ప్రాంతంలో ఒక కోకోనట్ పార్కు కావాలని అడిగారు. పూర్తి పరిశీలన చేసి నిర్ణయిస్తామని ఆయన అన్నారు. జీడిమామిడి బోర్డు గురించి సీఎం, కేంద్రమంత్రి దృష్టిలో పెట్టారు. శ్రీకాకుళంలో జీడిమామిడి బోర్డు పెడతామన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలలో కొన్ని కీలకమైన చట్ట సవరణలపై శాసనసభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెట్టింది. పంచాయితీరాజ్ చట్ట సవరణ బిల్లు 2024తోసహా మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు 2024ను ప్రభుత్వం శాసనసభకు సమర్పించింది. వీటితోపాటు ఏపీ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు, క్రమబద్దీకరణ చట్ట సవరణ బిల్లులను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అయితే.. ఈ నేపథ్యంలోనే జీడిమామిడి బోర్డు పెట్టాలని సభ్యులు కోరడంతో.. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా ఏ శాఖ చూసినా ఏమున్నది అన్నట్లుగా తయారైంది. అయితే జీడిమాడి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు.

## ఢిల్లీని కమ్మేసిన పొగ
## రోడ్లపై వాహనాలు కనపించని స్థితి
## ఉదయం 9 గంటలకూ కనిపించను సూర్యుడు

న్యూఢిల్లీ, నవంబర్ 14 (నినాదం): దేశ రాజధానిలో పరిస్థితులు మరింత దారుణంగా మారాయి. వాయి కాలుష్యం వల్ల ఉదయం 9 గంటలకూ కూడా సూర్యుడు కనిపించని పరిస్థితి ఉందంటే అక్కడ పరిస్థితులు ఏలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం.. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 473గా నమోదైంది. గురువారం ఉదయం రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ మంచు కమ్మేసింది. ఫలితంగా విజిబిలిటీ సున్నాకి పడిపోయింది. రోడ్లపై వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ఉదయం 9 గంటల సమయంలోనూ సూర్యుడు కనిపించని పరిస్థితి. విజిబిలిటీ జీరోకు పడిపోవడంతో విమాన, రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషన్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు సాగించే సుమారు 300కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ తెలిపింది. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు పేర్కొంది. మొత్తం ఢిల్లీకి రావాల్సిన 115 విమానాలు, రాజధాని నుంచి బయలుదేరాల్సిన 226 విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ తెలిపింది. సగటున 17 నుంచి 54 నిమిషాలు ఆలస్యంగా విమానాలు నడుస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు ఈ పొగమంచు రైళ్ల రాకపోలకపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.

## రెండు లారీలు ఢీ........
## క్యాబిన్‌లో ఇరుక్కపోయిన డ్రైవర్లు
## అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు

**భూపాలపల్లి, నవంబర్ 14 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కురవి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని శివారు తాట్యా తండా సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు డ్రైవర్ల క్యాబిన్‌లో ఇరుక్కుపోయి మూడు గంటలపాటు నరకయాతన అనుభవించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. వారిని అతికష్టం మీద బయటకు తీశారు. చికిత్స నిమిత్తం ఇద్దరిని దవాఖానకు తరలించారు. భూపాలపల్లి జిల్లా గోపాల్‌పూర్‌కు చెందిన ఇంద్రల్ రాజు.. బొగ్గు లోడుతో పాల్వంచకు వెళుతున్నాడు. అదే సమయంలో భూపాలపల్లి జిల్లా చిట్యాలకు చెందిన ఎండీ హైదర్ పాల్వంచలో బొగ్గు లోడును దింపి బూడిదతో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వీరిద్దరూ కురవి మండలం తాట్యాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీల ముందు భాగమైన క్యాబిన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇద్దరు డ్రైవర్లు అందులో ఇరుక్కుపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. తీవ్ర గాయాలతో బాధపడుతున్న వారిని బయటకు తీసేందుకు మూడు గంటలపాటు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వారిని లారీల్లోనుంచి బయటకు తీసుకురావడానికి యత్నించినప్పటికీ వీలుకాకపోవడంతో జేసీబీల సహాయం తీసుకున్నారు. అయినా కష్టంగా మారడంతో వారిని అందులోనే ఉంచి ప్రథమచికిత్స అందించారు. 108 అంబులెన్స్ సిబ్బందితో సెలైన్ ఎక్కించారు. అనంతరం గ్యాస్ కట్టర్లను తెప్పించి క్యాబిన్లను కట్ చేసి వారిని బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను మహబూబాబాద్? ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఎంజీఎం హాస్పిటల్‌కు, అటునుంచి ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన లింగంపేట ఎస్ఐ

**కామారెడ్డి, నవంబర్ 14 (నినాదం):** కామారెడ్డి జిల్లా లింగంపేట ఎస్ఐ అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక కేసు విషయంలో ఎస్ఐ డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. వారి సూచనలు మేరకు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నాలుగు రోజుల క్రితమే నిజామాబాద్ జిల్లా వర్ని ఎస్ఐ ఏసీబీకి చిక్కగా..వారం తిరగకముందే మరో ఎస్ఐ ఏసీబీకి పట్టుబడటం జిల్లాలో చర్చనీయాంశమైంది. మరోవైపు జిల్లాలో ఏసీబీ వరుస దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిజామాబాద్‌లో ఫ్లెక్సీ వివాదం
## ఆర్మూర్‌లో ఉద్రిక్తత

నిజామాబాద్, నవంబర్ 14 (నినాదం): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మధ్య వివాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటిస్తున్నారు. అయితే ఆర్మూర్‌లో మంత్రి జూపల్లి పర్యటన సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదానికి కారణమైంది. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అందులో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ఫొటోలు లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఇరువర్గాలను శాంతింపజేశారు.

## కాంగ్రెస్ పాలనపై
# మావోయిస్టుల లేఖ
### హామీలను మర్చి పాలనసాగిస్తుందని మండిపాటు

హైదరాబాద్,నవంబర్ 14 (నినాదం): కాంగ్రెస్ సంవత్సర పాలనపై మావోయిస్టుల లేఖ రాయడం సంచలంగా మారింది. రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలనపై మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ బహిరంగ లేఖను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కార్పోరేట్ల కోసం పనిచేస్తుందని మండిపడ్డారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించి వేస్తూ హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పేరుతో విధ్వంసానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు రైతుల భూములను కొల్లగొట్టేందుకు పథకం పన్నారని విమర్శించారు. కుట్ర పూరితంగా కార్పొరేట్లకు మేలు చేసేలా రేవంత్ పాలన ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## తిరుమల శ్రీవారికి స్వర్ణ వైజయంతీ మాల
### కానుకగా సమర్పించి మాజీ ఛైర్మన్ మనవరాలు

తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామికి రూ.2కోట్ల విలువైన బంగారు ఆభరణాన్ని కానుకగా సమర్పించారు. టీటీడీ మాజీ చైర్మన్ డీకే ఆదికేశవులనాయుడు మనుమరాలు చైతన్య శ్రీవారికి స్వర్ణ వైజయంతీ మాలను కానుకగా అందించారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చేతుల మీదుగా వైజయంతీ మాలను శ్రీవారికి సమర్పించారు. ఈ స్వర్ణమాలను శ్రీవారి ఉత్సవమూర్తులకు అలంకరించనున్నట్లు టీటీడీ చైర్మన్ పేర్కొన్నారు. మరో స్వర్ణ వైజయంతీ మాలను తిరుచానూరు పద్మావతీ అమ్మవారికి సైతం కానుకగా సమర్పించనున్నట్లు చైతన్య తెలిపారు. శుక్రవారం పద్మావతి అమ్మవారిని దర్శించుకొని.. మాలను దేవస్థానానికి కానుకగా అందించనున్నట్లు ఆమె వివరించారు.

## అమెరికా తదుపరి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా తులసి గబ్బర్డ్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్ మాజీ డెమొక్రటిక్ రిప్రజెంటేటివ్ తులసి గబ్బర్డ్‌ను అత్యంత కీలక పదవికి ఎంపిక చేశారు. దేశ ఇంటెలిజెన్స్ కమ్యూనిటీ నాయకత్వంలో భారీ మార్పులకు శ్రీకారం చుడుతూ ఆమెను డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ (డీఎన్ఐ) పదవికి ఎంపిక చేశారు. ఈ పదవీ బాధ్యతల్లో భాగంగా ఆమె సీఐఏ, ఎన్ఎస్ఏ సహా 18 ఇంటెలిజెన్స్ ఏజెన్సీలను పర్యవేక్షించనున్నారు. తనను ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా నియమించినందుకు ట్రంప్‌నకు తులసి ధన్యవాదాలు చెప్పారు. తులసి గబ్బర్డ్ డెమొక్రటిక్ పార్టీ తరపున దేశాధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తారనే వార్తలు గతంలో వచ్చాయి. అయితే ఆమె 2022లో ఆ పార్టీని వదిలిపెట్టి, ట్రంప్‌నకు మద్దతు పలికారు

## షిఫాలీకి మిసెస్ యూనివర్స్ అమెరికా కిరీటం




వాషింగ్టన్: భారత సంతతికి చెందిన షిఫాలీ జమ్వాల్ మిసెస్ యూనివర్స్ అమెరికా 2024 కిరీటాన్ని దక్కించుకున్నారు. రెంటన్‌లో ఏంపవరింగ్.ఓఆర్‌జీ నిర్వహించిన పోటీలో ఆమె మిసెస్ యూనివర్స్ అమెరికాగా ఎంపికయ్యారు. దీంతో ఆమె వచ్చే ఏడాది జరిగే మిసెస్ యూనివర్స్ పోటీలకు అమెరికా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. జమ్ముకు చెందిన రిటైర్డ్ ఆర్మీ అధికారి కుమార్తె అయిన జమ్వాల్ సీటెల్‌లో ఉంటూ ఎస్పెర్.ఈవోలో సీనియర్ ప్రొడక్ట్ మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. లైవ్2 ఎన్జీవోకు సహ వ్యవస్థాపకురాలు.

## ప్రజలపై మరో భారం మోపనున్న కాంగ్రెస్.. గ్రీన్‌సెస్ విధించేందుకు ప్రయత్నాలు




న్యూఢిల్లీ, నవంబర్ 14 (నినాదం): ప్రజలపై భారం మోపేందుకు కాంగ్రెస్ సర్కారు సిద్ధమవుతున్నది. నీటి బిల్లులపై గ్రీన్ సెస్ విధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బీ ఖండే ఆ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. పర్యావరణ పరంగా ఎంతో ప్రాధాన్యం ఉన్న పశ్చిమ కనుమలను సెస్ ద్వారా వచ్చే సొత్తుతో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల్లో నీటి బిల్లులపై రూ.2 నుంచి రూ.3 వరకు గ్రీన్ సెస్ విధించే విధంగా ఏడురోజుల్లో ప్రతిపాదనలను సమర్పించాలని కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఆ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో ఆదేశించారు. పశ్చిమ కనుమలను కాపాడేందుకు గ్రీన్ సెస్‌తో నిధిని సృష్టించనున్నట్లు పేర్కొన్నారు. పశ్చిమ కనుమలు గుజరాత్ నుంచి ప్రారంభమై.. మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, కేరళ మీదుగా తమిళనాడులోని కన్యాకుమారి వరకు 1600 కిలోమీటర్ల పొడవునా విస్తరించి ఉన్నాయి. దేశ జనాభాలో దాదాపు 24.5 కోట్ల జనాభాకు నీటివనరులను ఈ పశ్చిమ కనుమలు అందిస్తుంటాయి. కృష్ణా, గోదావరి, కావేరి నదులతో పాటు తుంగ, భద్ర, భీమా, మలప్రభ, ఘటప్రభ, హేమావతి, కాబిని తదితర ఉప నదులకు పుట్టినిల్లు. అంతరించే ముప్పును ఎదుర్కొంటున్న జీవజాతుల జాబితాలో ఉన్న 325 జీవజాతులు ఈ పశ్చిమకనుమల్లో ఉన్నాయి. ఎంతో జీవవైవిధ్యానికి, పర్యావరణ అద్భుతాలకు పశ్చిమ కనుమలు ఆలవాలంగా నిలుస్తున్నాయి.

# దాడి కారుకుడు సురేశ్‌కు భూమే లేదు

### ప్రభుత్వానికి కలెక్టర్ నివేదించినట్లు సమాచారం..తాము దాడిలో పాల్గొనలేదంటున్న గ్రామస్థులు

### హైదరాబాద్ మీడియా ముందు గగ్గోలు

హైదరారాబాద్: లగచర్ల ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత సురేష్‌కు అసలు భూమి లేదని వికారాబాద్ కలెక్టర్ తేల్చారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ఇచ్చిన నివేదికలో కీలక అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేష్, అతని సోదరుడు మహేష్‌కు ఎలాంటి భూమి లేదని నివేదిక పేర్కొన్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న 42 మంది నిందితుల్లో 19 మందికి భూమి లేదని కలెక్టర్ గుర్తించి, తెలియచేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడి ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 16మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇదిలావుంటే తెలంగాణలో వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటన సంచలనం సృష్టిస్తోంది. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర రెవెన్యూ సిబ్బందితో గ్రామస్తులు తిరగబడి దాడి చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వెనక రాజకీయ కుట్ర ఉందని అనుమానిస్తోన్న ప్రభుత్వం లగచర్ల ఘటనను సీరియస్గా తీసుకుని సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. లగచర్ల ఘటనలో ఇప్పటికే బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరు కూడా ఈ ఘటనలో తెరపైకి వచ్చింది. ఈ పరిమాణాల నేపథ్యంలో లగచర్ల గ్రామంలో రాష్ట్రంలో ఒక్కసారిగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామస్తులు మీడియా ముందుకు వచ్చారు. లగచర్ల గ్రామ ప్రజలు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. 'మా గ్రామానికి ఫార్మా కంపెనీ వస్తుందని ప్రచారం చేశారు. ఫార్మా కంపెనీ పెడితే మా భూములు కోల్పోతాం. మా భూములు లాక్కోవాలని చూస్తున్నారు. మాకు ఫార్మా కంపెనీ వద్దు. ఫార్మా కంపెనీ వలన మాకు రోగాలు వస్తాయని అన్నారు. అసలు కలెక్టర్ మా ఊరికి వస్తున్నాడని మాకు తెలియదు. మేము ఎవరిపై దాడులు చెయ్యలేదు. మాపై, మా కుటుంబాలపై దాడులు చేశారు. పోలీసులు మా కుటుంబ సభ్యులను అరెస్ట్ చేశారు. వాళ్లను వెంటనే విడుదల చెయ్యాలి. మాకు ఏం జరిగిన ఫార్మా కంపెనీ ఏర్పాటుకు భూములు ఇచ్చేది లేదని అన్నారు. లగచర్ల ఘటన రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోన్న వేళ ఏకంగా.. ఆ గ్రామ ప్రజలకు మీడియా ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది.

## కూటమి ఇచ్చిన హామీల అమలుపై ఖచ్చితంగా పోస్టులు పెడతాం : మాజీ మంత్రి రోజా

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ ( %ాబజూవతీ ూఱఞ%) పేరుతో అధికారంలోకి వచ్చి తీరా బడ్జెట్‌లో నిధులు కేటాయించక ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి ఆర్కె రోజా (%=ఖ =శీయిు%) ఆరోపించారు. ఇచ్చిన హామీలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులు చంద్రబాబును నిలదీస్తూ ఖచ్చితంగా పోస్టులు పెడతారని ట్విట్టర్‌లోపేర్కొన్నారు.
రాష్ట్రంలోని యువత, మహిళలను, రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఆడబిడ్డ నిధి పథకం కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500ల చొప్పున ఏడాదికి రూ.18వేలు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ పథకానికి రాష్ట్రంలో 2.07 కోట్ల మంది మహిళలకు రూ.37,313 కోట్లు కేటాయించాల్సి ఉండగా బడ్జెట్‌లో (%దీబుస్త్రవ%) ఎంత కేటాయించారని ప్రశ్నించారు.
దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లకు 1,54,47,061 కనెక్షన్లకు రూ.4,115 కోట్లు ఖర్చు అవుతుందని, వాటికి అరకొరా నిధులు కేటాయించారని ఆమె విమర్శించారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ.15వేలు ఇస్తామని, అన్నదాతకు ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల చొప్పున ఆర్థిక



సాయం అందిస్తానని బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఇప్పటి వరకు అతీగతీలేదని అన్నారు.
యువగళం కింద రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు రూ.3వేలు ఇవ్వడానికి రూ.7,200 కోట్లు అవసరం ఉండగా బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారని ప్రశ్నించారు. వైసీపీ సభ్యులు ప్రశ్నిస్తే కేసులు పెడుతామని, అరెస్టులు చేస్తామని బెదిరింపులు చేస్తున్నారని మండిపడ్డారు

## పారిస్ ఒప్పందానికి ధనిక దేశాలు కట్టుబడి ఉండాలి

### కాప్29 సదస్సులో పలు దేశాల విజ్ఞప్తి




బాకు, నవంబర్ 14: భవిష్యత్తులో ఏర్పడే తీవ్ర వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు 2015లో చేసుకున్న పారిస్ ఒప్పందాన్ని కొన్ని ధనిక, అభివృద్ధి చెందిన దేశాలు నిర్వీర్యం చేయడం పట్ల కాప్29 శిఖరాగ్ర సదస్సు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో తమ బాధ్యతలను పలుచన చేయకుండా ఆర్థిక సహాయం అందించి తమ కట్టుబాట్లను గౌరవించాలని భారత్ సహా పలు దేశాలు విజ్ఞప్తి చేశాయి. క్లైమేట్ ఛేంజ్ శిఖరాగ్ర సమావేశం గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. కాప్ 29 వద్ద చర్చల సమయంలో సంపన్న దేశాలు తమ ఆర్థిక బాధ్యతలను మార్చుకునే ప్రయత్నాలను తిరస్కరించాయి. దీంతో పారిస్ 2015 ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేయాల్సిన అవసరాన్ని భారత్, చైనా తదితర దేశాలు పునరుద్ఘాటించాయి.